

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శుక్రవారం 17 నవంబర్ 2023 www.navatelangana.com



మున్సిపాలిటీల్లో వంద శాతం పోలింగ్ నమోదుకు కృషి చేయాలి

- 21 లోపు ఓటర్ స్లిప్పులు అందజేయాలి
- కలెక్టర్ హనుమంతు కే. జెండగే


నవతెలంగాణ - భువనగిరి

మున్సిపాలిటీల్లో వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన భువనగిరి మున్సిపల్ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు, రీసోర్ పర్సన్స్, సూపర్‌వైజర్లతో మాట్లాడుతూ పట్టణాలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న దృష్ట్యా ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకునేలా, వంద శాతం ఓటింగ్ కోసం క్షేత్రస్థాయిలో కార్యాచరణ ఉండాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఈనెల 21 లోగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఓటరుకూ ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. ఏరోజు ఎక్కడ, ఎలా పంపిణీ చేసే వివరాల షెడ్యూలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ▸ మిగతా 7లో...

ఎవరి ధీమా వారిదే..!

- భరోసాతో బీఆర్ఎస్
- ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్

నాగార్జున్‌సాగర్ నియోజకవర్గంలో హెమాహెమీల తనయులు పోటీ పడుతున్నారు. అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి నోముల భగత్, కాంగ్రెస్ నుంచి జానారెడ్డి తనయుడు జయవీర్‌రెడ్డి పోటీపడుతున్నారు. తామే గెలుస్తామంటే తామే గెలుస్తామన్న ధీమాతో లెక్కలు వేసుకుంటున్నారు.





నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణలో నాగార్జున సాగర్ అసెంబ్లీ స్థా నానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కాంగ్రెస్ పక్షాన జానారెడ్డి తనయుడు కుందూరు జయవీర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే నోముల భగత్ ఇక్కడ బరిలో ఉన్నారు. దీంతో రాష్ట్ర ప్రజల దృష్టి సాగర్ ఉంటుందని పలు పార్టీల నేతలు అంటున్నారు. ఇప్పటికే ఇరు పార్టీలు గ్రామాల్లో తిరుగుతూ తమ విజయంపై భరోసాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న జయవిర్ సాగర్ ప్రజలపై నమ్మకంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య హోరాహోరీగా పోరు జరగనుంది. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఎందుకంటే గతం నుంచి ఇప్పటి వరకు పార్టీని నడిపించే నాయకుడు లేక బీజేపీ శ్రేణులు నిరాశలో ఉన్నారు. నోముల భగత్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ పర్యటించి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందిన వారిని కలిసి కారు గుర్తుకు ఓటేయాలని కోరు తున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు, నాయకులతో ప్రచారం చేస్తున్నారు.

ఆత్మవిశ్వాసంలో కాంగ్రెస్ సాగర్ నియోజకవర్గ ▸ మిగతా 7లో...

ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి
- గరిడేపల్లి మండలంలో ప్రచారం



నవతెలంగాణు-గరిడేపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి విమర్శించారు. గురువారం మండల పరిధిలోని రాయినిగూడెం మంగాపురం కాల్వపల్లి కీతవారిగూడెం తాళ్ల మల్కాపురం కొత్తగూడెం రంగాపురం వెలిదండ కొనాయిగూడెం అగ్రహారం గడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వాగతం పలికారు. పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. డప్పు కళాబృందంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మీ మాట్లాడుతూ నయా నవాబు మాదిరిగా దొరల గడీల పాలన సాగిన కేసీఆర్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో లేని అధికార పార్టీ ఎమ్మెల్యే వల్ల నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థులు దండాలు చేసి దోచుకున్నారనానరు. ఓట్లు కోసం కోటి రూపాయలు ఖర్చుపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తున్న ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని కోరారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలకు, డబ్బు రాజకీయాలకు, పాల్పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తనను గెలిపిస్తే హుజూర్‌గర్ నియోజకవర్గం అన్ని రంగాలలో సస్యశ్యామలం చేస్తానన్నారు. ఈనెల 30వ తేదీన జరిగేఅసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిరైన తనను అత్యధిక సుత్తిత కొడవలి నక్షత్రం గుర్తు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, పారేపల్లి శేఖర్ రావు, యాదగిరిరావు, ములకలపల్లి రాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు ,కోట గోపి, డీవైఎఫ్ఐ నాయకులు నవీన్ , పార్టీ మండల కార్యదర్శిలు ఎస్ కే.యాకూబ్ ,అనంతు ప్రకాష్, శ్రీనివాస్ ,నగేష్ ,రాచమల్లు రామస్వామి ,గ్రామాల సర్పంచులు దోసపాటి స్వరూప బిక్షం, బోయిళ్ళ జ్యోతి అర్జున్ ,తుమ్మల సైదయ్య ,బొల్లిపల్లి శ్రీనివాస్ ,లక్ష్మయ్య వెంకటేశ్వర్లు, నరసింహారావు ,తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ హాలియాలో ఐటి దాడులు..!

- రైస్ మిల్లుల్లో ఇండ్లలో సోదాలు..!!

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ, హాలియా ప్రాంతాల్లో గల పలు రైస్ మిల్లుల్లో వాటి యాజమాన్యాల ఇండ్లల్లో గురువారం ఐటీ సోదాలు జరిగాయి. మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ రైస్ మిల్లర్స్ యాజమాన్యమైన బండారు కుశలయ్య, రంగా రంజిత్ ల ఇండ్లతో పాటు వారి రైస్ మిల్లులైన మహాతేజ, ఎమ్మార్ఐ లలో ఐటీ అధికారులు దాడులు చేశారు. అలాగే ప్రముఖ కాంట్రాక్టర్, వ్యాపారసంస్థల యజమానైనా ఇంజం శ్రీధర్ నివాసంలోనూ ఐటీ అధికారులు సోదాలు చేశారు. అంతేగాక ఎమ్మెల్యే భాస్కర్ రావు ప్రధాన అనుచరుడు కాంట్రాక్టర్ శ్రీధర్ కు సంబంధించిన త్రిపురారం మండలంలోని వెంకటసాయి సాల్వెంట్ లోనూ ఐటీ అధికారులు దాడులు చేశారు. అలాగే హాలియా మండలంలోని వజ్రతేజ రైస్ మిల్లులో.. యజమాని యాదగిరి ఇంట్లో ఐటీ దాడులు జరిగాయి. మిర్యాలగూడ ప్రాంతానికి గురువారం తెల్లవారుజామున వచ్చిన 40 మంది ఐటీ అధికారులు.. బందాలుగా విడిపోయి సోదాలు జరిపినట్లు సమాచారం. ఐటీ అధికారులు సోదాలు చేసే సంస్థల.. ఇండ్ల ▸ మిగతా 7లో...

c m y k



జూలకంటికి స్వతంత్ర అభ్యర్థి మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి సీనియర్ గిరిజన నాయకుడు స్వతంత్ర అభివృద్ధి ఉషా నాయక్ మద్దతు తెలిపారు. గురువారం పట్టణంలోని చైతన్య నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న జూలకంటి రంగారెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ఆయనను పార్టీక కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉషా నాయక్ మాట్లాడుతూ పేదల కోసం పోరాడుతున్న జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యే అయితే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. నేడు ధన రాజకీయం నడుస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో పేదల కోసం పనిచేసే నాయకులకు ప్రజలు మద్దతు తెలుపాలని కోరారు. జూలకంటి రంగారెడ్డి కి తాను పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ జూలకంటి రంగారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు ఆయన గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలో గురువారం నాగార్జున సాగర్ మాజీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామాలలోని 30 మంది వివిధ పార్టీల కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్, 500 రూపాయలకే గ్యాస్, ప్రతి నెల మహిళలకు వారి అకౌంట్ లో 2500లు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు ఒకేసారి 2,000,00 రూపాయలు రుణమాఫీ వర్తింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్ పి మాజీ వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసి జ్యోతి కృష్ణ, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, నాయకులు తోడిమ సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వినయ్ రెడ్డి, లాలు నాయక్,



నారాయణ, బీరెడ్డి బాల్ రెడ్డి, పగడాల నాగరాజు, కిలారీ మురళి కృష్ణ, ఎండి జానిమియ, నడ్డి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం



ఓటు హక్కుపై సదస్సులో
జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ కరణ్ రెడ్డి
నిజాయితీగా ఓటేయాలని డీఆర్డీఏ పీడీ కాళిందిని పిలుపు
నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని, ప్రతీ ఓటరూ నవంబరు 30న ఓటు వేయాలని జిల్లా పరిషత్ సీఈఓ, ఎస్వీఈఈపి జిల్లా నోడల్ అధికారి ఎన్.ప్రేమ కరణ్ రెడ్డి కోరారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత ముఖ్యపాత్ర పోషించాలి అని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ మీనా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఓటరు చైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి. కోటేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని మాట్లాడుతూ యువత వారి ఓటు వేయడంతో పాటు కుటుంబంలో అందరూ ఓటు వేసేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ ఎంపీడీవో జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ మెరుగైన పాలన అందించే వారిని ఎన్నుకోవాలని కోరారు. డబ్బు కోసం ఓటుని అమ్ముకోవద్దని మీనా విద్యా సంస్థల చైర్మన్ మొహమ్మద్ అలీ పేర్కొన్నారు. ఎస్వీఈఈపి జిల్లా సమన్వయ కర్త అరుణ్ కుమార్, డివిజన్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్, కళాశాల ప్రిన్సిపల్ వాణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల అక్రమాలను అడ్డుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన సీ-విజిల్ మొబైల్ యాప్ నీ యువత ఉపయోగించాలి అని అధికారులు కోరారు. ఎన్నికల సంఘం ఓటరు కోసం అందుబాటులోకి తెచ్చిన వివిధ మొబైల్ యాప్ సేవలను అధికారులు వివరించారు. అందులో అన్నీ రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేత లకు బహుమతులు అందించారు. అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పాదూరు శశిధర్ రెడ్డి
నవతెలంగాణ-మాడుగులపల్లి

బీఆర్ఎస్, కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాదూరు శశిధర్ రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని గుర్రప్పగూడెం కోయలపహాడ్ గ్రామాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగన్నను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి మళ్ళీ కొత్త హామీలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ పదేండ్ల కాలంలో వారు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలియజేసి ఆ తర్వాత ఓట్లు అడగాలని అన్నారు. నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే సీపీఎం పార్టీ ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మండల నాయకులు పతాని శ్రీను, వల్లమల్ల యల్లయ్య, కోడిరెక్క వెంకన్న, మునగాల నారాయణరెడ్డి, రాధిక, పద్మ, లతీఫ్, సంపత్ పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట



నవతెలంగాణ-చింతపల్లి

సీఎం కేసీఆర్ బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించి సమైక్య నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఈనెల 30న ప్రజలు తమ అమూల్య ఓటును కారు గుర్తుకు వేసీ మరొసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)తోనే పేదలకు ఇండ్ల స్థలాలు

ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో వేలాదిమంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీపీఐ(ఎం) పార్టీదేనని ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించడం ద్వారా ఇడ్ల స్థలాలు సాధించుకోవచ్చని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, సీనియర్ నాయకులు బిరుదొజు రామాచారి తెలిపారు. గురువారం ఉదయం 7,8 వార్డులు లూయిస్ నగర్, చైతన్య నగర్, గణేష్ నగర్‌లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994లో నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో నియోజకవర్గంలో అనేకచోట్ల ప్రభుత్వం ద్వారా భూమి కొనుగోలు చేయించి పేదలకు 90 గజాల చొప్పున స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలపై ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్న సందర్భంలో సీపీఐ(ఎం) ధైర్యాన్ని ఇచ్చి ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ,దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, భూతం అరుణ, సలివొజు సైదాచారి, చింతల శోభన్, కట్టా అంజయ్య,కర్నాటి శ్రీరంగం, కొండ సిద్దార్థ, ప్రణయ్, శ్రీనివాస చారి, రాధాకృష్ణ పాల్గొన్నారు.



చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వట్టిమర్తి గ్రామ సమీపంలోని శ్రీ సాయి బాబా దేవాలయంలో అభిషేకం, పూజా కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. అనంతరం పలు గ్రామాలకు సంబంధించిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కూనూరు సంజయ్ దాస్, వనమా వెంకటేశ్వర్లు, తేరేటిపల్లి హనుమంతు ,శీల సత్యనారాయణ, రంగా వెంకన్న, గుండెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.


6 గ్యారెంటీలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

నవతెలంగాణ-పెద్దవూర

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందపరచిన ఆరు గ్యారెంటీ హామీలు ప్రతి ఇంటికి తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి బూత్ స్తాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గురువారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగినబూత్ స్తాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎంపీటీసి జ్యోతి కృష్ణ, మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, నాయకులు తోడిమ సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వినయ్ రెడ్డి, లాలు నాయక్, నారాయణ, బీరెడ్డి బాల్ రెడ్డి, పగడాల నాగరాజు, కిలారీ మురళి కృష్ణ, ఎండి జానిమియ, నడ్డి లక్ష్మయ్య పాల్గొన్నారు.

'అభివృద్ధి కొనసాగాలంటే కారే రావాలి'

నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ కారే అధికారంలోకి రావాలని దళిత బందు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను కేవలం తెలంగాణలోనే కొనసాగిస్తున్న ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. మునుగోడులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

ప్రజల చూపు ఎర్రజెండా వైపే

- ప్రజల కోసం అనేక పోరాటాలు చేశాం
- సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టపెల్లి సైదులు

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ ప్రజల చూపు ఎర్రజెండా వైపే అని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టపల్లి సైదులు అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశామం. నవతెలంగాణతో మట్టిపల్లి సైదులు ముఖాముఖి...

కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఏ విధంగా ఢీకొంటారు?

కోదాడ నియోజకవర్గం నుండి గతంలో కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు ఇక్కడ గెలిచింది. తప్ప నియోజకవర్గ అభివృద్ధికి ఆ పార్టీ చేసిందేమీ లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు ప్రజలు ఒకసారి అవకాశం కల్పించారు. కానీ వారు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. వీరు ఇద్దరు ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదు. కాబట్టి గతంలో వారు చేసిన వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకుపోయి వారిని ప్రజల ముందు దోషిగా నిలబెడతాను.

ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రజలకు ఏం చేస్తారు?

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాను. కోదాడలోఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాను. మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటు, కోదాడ పట్టణంలో ఉన్న చెరువును మినీ ట్యాంక్ గా నిర్మాణం, పేద మధ్యతరగతి ప్రజలకువిద్య, వైద్యం అందుబాటులో ఉండేలా చూస్తాను, నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ కల్పిస్తా, కార్మికుల హక్కులను రక్షిస్తా, రైతాంగం పండించినఅన్ని రకాల పంటలకు మద్దతు ధరకల్పనకు కృషి, చేతి వృత్తిదారుల ఆధునికరణకు కృషి చేస్తాను, మహిళలకు రక్షణకల్పిస్తా, నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ పనులు పూర్తి చేస్తా, మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి, ఎస్సారెస్పీ ద్వారా మోతే, నడిగూడెం, మునగాల మండలాల్లోచివరి భూములకుసాగునీరు అందిస్తా, లిఫ్టులను ఆధునీకరణ చేస్తా.



కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజలకు అందుబాటులో ఉండదు. దీనిపై మీ కామెంట్?

ఆమె నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకపోవటం మూలంగా గత ఎన్నికల్లో ఓటమి పాలు అయింది. ప్రజా ప్రతినిధి అంటే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ ఆమె గెలిసిన నాటినుండి మళ్లీ ఎన్నికలు వచ్చేవరకు నియోజకవర్గ ప్రజల ముఖం చూడరు. కాబట్టి నిరంతరం ప్రజలు అందుబాటులో ఉండే నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాను.

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వద్దకు సామాన్య ప్రజలు వెళ్లాలంటే భయపడతారు దీనిపై మీ కామెంట్?

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య దగ్గరకు సామాన్య పేద, బడుగు బలహీన వర్గాలు, కార్మికులు వెళ్లే పరిస్థితి లేదు. ఆయన చుట్టూ కాంట్రాక్టర్లు, రాజకీయ బ్రోకర్లు ఉంటారు తప్ప నిజాయితీపరులు ఒక్కరు కూడా ఉండరు. సామాన్యుల కష్టాలు ఆయనకు తెలియవు ఆయన కు తెలిసింది కేవలం కమీషన్లు, కాంట్రాక్టులు తప్ప పేదల బాధలు పట్టవు.

ప్రజల కోసం చేసిన పోరాటాలు ఏమైనా ఉన్నాయా?

నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ వారి హక్కుల సాధన కోసం పోరాటం చేసిన వ్యక్తిని నేను కోదాడ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కోసంపోరాటం చేశాను. కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలో పేదల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమికి పట్టాలు ఇవ్వాలనిపోరాటం చేశాను.మోతే మండలం అప్పన్నగూడెం, విబలాపురం, మోతే గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ప్రారంభించాలని అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని అర్హత లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వకూడదని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాను. ఈ సందర్భంగా విబలాపురం గ్రామంలో అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని పోరాటం చేస్తున్న సందర్భంగా పోలీసులు నాపై దాడి చేశారు. అక్రమ కేసులు నాపై మోపారు. అయినా భయపడకుండా పేదల పక్షాన పోరాటం చేశాను. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన, గ్రామపంచాయతీ కార్మికుల, ఆర్టీసీ, ఫీల్డ్ అసిస్టెంట్ల, మెట్ల,ఉపాధి కూలీలసమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారు. పోరాట ఫలితంగా అనేక హక్కులను కార్మిక వర్గానికి సాధించి పెట్టాను. ఇంకా అనేక హక్కులు సాధించవలసి ఉంది.

మీ ప్రచారం ఏ విధంగా సాగుతుంది?

నియోజకవర్గంలో సీపీఐ(ఎం)అభ్యర్థిగా విస్తృతంగా పర్యటనలు చేస్తూ ఓటర్లను కలుస్తున్నాను. ఓటర్ల నుండి రోజురోజుకు స్పందన పెరుగుతుంది. అనేక పార్టీలకు ఓట్లు వేశాము ఏ పార్టీ కూడా ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. కాబట్టి ఈసారి సిపిఎం అభ్యర్థి అయిన మీకు ఓటు వేస్తామని ప్రజలువచ్చి చెబుతున్నారు.స్పందన చాలా బాగుంది. కచ్చితంగా కోదాడ నియోజకవర్గంలో ఎర్ర జెండా ఎగరడం ఖాయం.

ప్రజలకు ఏమైనా చెప్పదలచారా?

అవకాశవాదులను, పార్టీలు మారే వారిని, ప్రజలకు అందుబాటులో ఉండని వారిని ఓడించాలి. ప్రజల కోసం నీతిగా నిజాయితీగా పనిచేసే వ్యక్తులని ఎన్నుకోవాలి. స్వచ్ఛ రాజకీయాలు కావాలి. అవినీతి రహితపరిపాలన కొనసాగించే అభ్యర్థులను ఎన్నుకోవాలి. అంటే కమ్యూనిస్టులనుఎన్నుకోవాలి. ఒకసారి కమ్యూనిస్టులకుఅవకాశం ఇవ్వాలి. నీతిగా నిజాయితీగా ఉండే వారిని ఎన్నుకోవాలి.

'గాదరి కిషోర్‌కే మా మద్దతు'

నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గం మొత్తం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కే తమ పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ వర్గం సామాజిక నాయకులు ఆకారం సైదులు, తడకమల్ల రవికుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గానికి డాక్టర్ గాదరి కిషోర్ ఎమ్మెల్యే అయిన తర్వాతనే మాదిగలకు రాజకీయంగా అన్ని రంగాలలో ప్రముఖ స్థానం లభించిందన్నారు. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్లను,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్,జడ్పిటిసి,ఎంపీపీ,సింగిల్ విండో చైర్మన్లను, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నెంబర్లుగా మాదిగ జాతికి అవకాశాలు కల్పించిన ఘనత గాదరి కిషోర్ కుమార్ దే అని అన్నారు.దళిత బంధు పథకం కూడా 90 శాతం మాదిగలకే కేటాయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో మాదిగలను హత్యలు చేసి రౌడీలుగా మార్చిన చరిత్రను ఇంకా ప్రజలు మరువలేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి మాదిగల మద్దతు ఉండదని మాదిగల అభ్యున్నతికి 10 ఏండ్ల పాటు కృషి చేసిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కి ఉంటుందని అన్నారు. ఈనెల 30వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికలలో మాదిగలు అత్యధిక సంఖ్యలో పాల్గొని గాదరి కిషోర్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తుంగతుర్తి గడ్డమీద మూడోసారి గులాబీ జెండా ఎగడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ జాతి నాయకులు పోలేపాక సోమయ్య, మల్లేపక వెంకన్న, గుడిపాటి వీరయ్య, చింతకుంట్ల మనోజ్, కాసర్ల చంటి,చింతకుంట్ల పరమేష్, పుల్లూరి పరుశరాములు, గడ్డం సోమేష్, మిట్టగడుపుల విజయ్, చెడుపాక వెంకన్న, చింతకుంట్ల సురేష్, బోజ్జ గిరి, బొంకూరి సైదులు, ఇరుగు సురేష్, బొంకురి మల్లేష్ , ప్రవీణ్ బొంకురి మధు, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ల బిక్షం, మధు, శివకుమార్, బానుప్రకాష్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్టేట్ శాంపిల్ సర్వే కమ్ అసిస్మెంట్ యూనిట్ టీం అధికారులు డీపీఎంఓ సాకల రెడ్డి,లోకేందర్ లు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లకుంట,హైదరాబాద్ టీం అధికారులు సందర్శించి మాట్లాడారు.కుష్టు వ్యాధికి సబంధించిన రికార్డ్స్, రిపోర్ట్స్ పరిశీలించి కుష్టు రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కుష్టు వ్యాధి కి సంభందించిన పూర్తి అవగాహన సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బదికి కల్పించారు.కుష్ఠ వ్యాధి మచ్చలను ప్రాథమిక దశోనే గుర్తించి చికిచ్చ అందించినట్లైతై రోగిని కాపాడుకోవచ్చని అన్నారు. ఎం డి టి. చికిత్స వలన ఎటువంటి దుషపరినామాలు తలెత్తే అవకాశాలు ఉండవని తెలియజేశారు. ఈ ట్రీట్మెంట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తుంగతుర్తి లో పూర్తి ఉచితంగా అందించబడుతుందని అన్నారు. కుష్టు రోగుల పట్ల ఎటువంటి వివక్షత చూపకూడదని తెలియజేశారు. కుష్టు రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రోగ్రాం గురించి తెలియజేశారు. కుష్టు రహిత సమాజం కొరకు మనం అందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్టేట్ టీమ్ సభ్యులు నరసింహారెడ్డి , లుర్ధమ్మ, అరుణ, జిల్లా డి పి ఎం ఓ థామస్, సురేష్ .ఏపీ ఎంఓ, విజయభాస్కర్, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ లింగమూర్తి, హెచ్ ఈ ఓసముద్రాల సూరి , హెల్త్ అస్టిటంట్స్ నరసింహచారి, గాజుల సోమన్న,యాదగిరి, నవీన్ కుమార్, భారతి, స్వప్న, జయ్యమ్మ, రూప, కమల, రజిత, స్వాతి, బేబీ, నాగమణి, నాగలక్ష్మి, శైలజ, ఉమ, ఆఫ్రిన్, సర్ణలత, మౌనిక, ఆశ కార్యకర్తలు పాల్గొన్నరు.

నూతనకల్: దేశంలో కుష్టి వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర డిప్యూటీ పారామెడికల్ అధికారి సకల రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కుష్టి వ్యాధిపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రోగి శరీరం పైన ఎలాంటి చిన్న చిన్న మచ్చలు ఉన్న స్పర్శ లేని మచ్చల భాగాన్ని గుర్తించి వెంటనే తగిన చికిత్స చేస్తే కుష్టి వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని అన్నారు. గ్రామంలో ఆశా వర్కర్ ల పై ప్రజలకు కుష్టి వ్యాధి లక్షణాల పైన అవగాహన కల్పించే బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, లోకేందర్ లూర్తమ్మ ,అరుణ జిల్లా పారామెడికల్ అధికారి సురేష్ మండల వైద్య ఆరోగ్య అధికారిని ఆశ్రితా రెడ్డి ,వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వంశీధర్‌కు సముచిత స్థానం కల్పిస్తాం

- రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



బీ ఆర్ ఎన్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశిధర్ కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. వంశీ 500 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా గురువారం స్థానిక శ్రీరామ్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో దామన్న మాట్లాడారు.ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త 6 గ్యారెంటీలను గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు..పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ గునగంటి వంశీధర్ మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ గర్ పట్టణంలో ఆరు ఏడు తొమ్మిది పది వార్డులలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి శానంపూడి రజిత రెడ్డి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎమ్మెల్యే సైదిరెడ్డి కి ఓట్లు వేసి రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె పట్టణంలో సైదిరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత చేసిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆమె వెంట పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్ నాద రెడ్డి కౌన్సిలర్లు అట్లూరి మంజుల గుండా పని కుమారి కుంట ఉపేంద్ర సైదులు శీలం వీరయ్య చింతకాయల మల్లయ్య లక్క వెంకన్న నరసింహారావు లావణ్య నాగమణి వీ ప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బహుజన జాతి కోసం చివరిదాకా పోరాడుతాను


నవతెలంగాణ-సూర్యాపేట

బహుజన జాతి కోసం చివరిదాకా పోరాడుతానని బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బి.ఆర్.యస్ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ బిఎస్పి లో చేరిన సందర్భంగా గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మీ కడుపున పుట్టిన బిడ్డగా మీ ముందుకు వచ్చానని ఎమ్మెల్యే గా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. మీరు వేసే ఓటుతో మీ పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. బతుకులు మారాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధికా రమేష్, లింగానాయక్,మీర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు నచ్చే.. కాంగ్రెస్‌లో చేరికలు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్

నవతెలంగాణ-నూతనకల్



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ఆరు గ్యారంటి పథకాలను ప్రజలు ఆకర్షించే వివిధ పార్టీల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరుతున్నారని తుంగతుర్తి శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామెల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో జన్నారెడ్డి వివేక్ రెడ్డి నివాస గృహంలో మండల పరిధిలోని వెంకేపల్లి పెద్దనెమిలతోపాటుఆయా గ్రామాల వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకి రాష్ట్రాన్ని గెలిపించి బహుమతిగా ఇవ్వాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు తోణుకునూరి సైదులు గౌడ్, సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి, కళ్యాణ్ కృష్ణారెడ్డి పన్నాల మల్లారెడ్డి, మస్కాపురం వెంకన్న, యాస ఎల్లారెడ్డి, సోమిరెడ్డి, జనతా రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

నవతెలంగాణ-తిరుమలగిరి

ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దుంపల కృష్ణారెడ్డి మరియు మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్ ఆధ్వర్యంలో గురువారం సుమారు 500 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేశారు. వీరిలో ప్రధాన నాయకులు తిరుమలగిరి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కిష్టు నాయక్, హీరూ నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు దుంపల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ప్రయాసలకు ఓర్చి నాటి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని జెండాలు మోసి, ఉద్యమాలను తీవ్రతం చేసి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులుగా భాగస్వాములుగా చేయకపోవడం, ఉద్యమంలో లేనివారికి చోటు కల్పించడం మూలంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అవినీతి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగిన తెలంగాణ ఉద్యమకారుడు నిస్వార్థ సేవ పరుడు ప్రజలకు అందుబాటులో ఉండే మందుల సామెల్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి రోశయ్య, పానుగంటి గణేష్, రఘు నందన్, కందుకూరి అంజయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే



• బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -తుర్కపల్లి

తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ బి .ఆర్ ఎస్ పార్టీదే అని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని బిలియా నాయక్ తండా ,జగ్గయ్య తండా ,బద్దు తండా ,ధర్మారం తండా, పెద్ద తండా, ధర్మారం, కర్షల, గడ్డ తండా, రామోజీ నాయక్ తండా, గొల్లగూడెం మర్రికుంట తండా దేవజి నాయక్ తండ గోగుల గుట్ట తండా మొత్తిరం తండా కొత్త బాయి తండా బాబుల నాయక్ తండ పర్యబాయి తండా రాముడు తండా పెద్ద తండా సుఖియా తండా జ్యోతిరామ్ తండ, మామిడికుంట తండాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పేదల కోసం మహిళల కోసం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన అనేక పథకాలను వివరించారు ఎన్నికల అనంతరం రైతు బంధు 16 వేల రూపాయల వరకు వృద్ధాప్య పెన్షన్లు 5000 రూపాయల వరకు గృహిణులకు 3000 రూపాయలు ఆరోగ్యశ్రీ 15 లక్షల వరకు గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు నిఖిల్ ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ జడ్పిటిసి బిక్కు నాయక్ ఎంపీటీసీ కర్ణాకర్ సర్పంచులు పోగుల ఆంజనేయులు నాంసం సత్యనారాయణ కల్లూరు ప్రభాకర్ రెడ్డి నాయకులు రామిరెడ్డి తలారి శ్రీనివాస్ గోవింద చారి ముత్యాలు మల్లేశం శ్రీకాంత్ మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

రాసిన పరీక్ష రద్దు చేసిన బిఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలి

• కాంగ్రెస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ- రామన్నపేట

నిరుద్యోగులు లక్షలాది రూపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకొని పోటీ పరీక్షలు రాస్తే ఆ పరీక్షలను రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టిన బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికలలో ఓడించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కోరారు. రామన్నపేట మండలంలోని దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామాలలో గురువారం రాత్రి శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ తో కలిసి ఓటర్లను కలుసుకొని చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 200 మంది నాయకులు కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ఆశీస్సులు తీసుకోవడానికి మీ దగ్గరికి వచ్చానని ఘన స్వాగతం పలికినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్టంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రావాలి కాంగ్రెస్ .. కావాలి కాంగ్రెస్ అని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్ లను ప్రతి ఒక్కరికి లబ్ది పొందేలా చేస్తాం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి భయంతో బూతులు తిడుతూ వ్యక్తిగత దూషణలు చేస్తున్నారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్



అధిష్టానంతో కొట్లాడి 3 సార్లు నీకు టిక్కెట్ ఇప్పించి, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే వారిని తిడుతున్నావ్ అంటేనే నీకు ఎంత విజ్ఞత ఉందో తెలుస్తోందన్నారు.బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు సీసాలు, పైసాలతోటి వస్తారని వారికి తగ్గిన బుద్ధి చెప్పాలన్నారు.నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, పల్లివాడ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి, నాయకులు జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, గంగుల వెంకట రాజా రెడ్డి, పున్న రమేష్, ఎంపీటీసీ మాడూరి జ్యోతి రామచంద్రరావు, గోదాసు పృథ్వీరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి మూసీ ప్రక్షాళన చేస్తాం

• సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

వలిగొండరూరల్:భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూసి ప్రక్షాళనను సాధిస్తామని కొండమడుగు నరసింహ విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం, పొద్దుటూరు, వర్కట్ పల్లి గ్రామాల్లో తన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏండ్ల క్రితం తాగు సాగునీటి అవసరాలు తీర్చిన మూసీ నది నేడు పాలకుల నిర్లక్ష్యం కారణంగా పెద్ద ఎత్తున కాలుష్యం బారిన పడి ఇక్కడి ప్రాంత ప్రజలఆరోగ్యాలను నాశనం చేస్తుంద న్నారు. అనేక అనారోగ్య సమస్యలతో మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పైళ్ల శేఖర్ రెడ్డి మూసి ప్రక్షాళన కోసం ఏ మాత్రం కృషి చేయలేదని కనీసం ఏ ఒక్క రోజు అసెంబ్లీలో మాట్లాడిన పరిస్థితి లేదని మళ్లీ ఈ ఎన్నికల్లో తనను ఓట్లు వేసి గెలిపించాలని గ్రామాల్లోకి వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న సిపి(ఐ)ఎం అభ్యర్థిగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏదుల్లగూడెం ప్రొద్దుటూరు గ్రామాలకు కనీస బస్సు సౌకర్యం కూడా లేదని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ గ్రామాల నుండి భువనగిరికి వలిగొండకు బస్సు సౌకర్యం కోసం కృషిచేసి కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యు గడ్డం వెంకటేష్,



మద్దెపురం రాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కల్యూరి రామచందర్, మండల నాయకులు ఏలే కృష్ణ, దుబ్బ లింగం, కవిడే సురేష్ పోతరబోయిన సత్యనారాయణ ,సిర్పంగి శ్రీరాములు నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, మాడుగుల వెంకటేశం,చేగురి నరసింహ, పిట్టల అంజయ్య, పలుసం లింగం, పలుసం బాలయ్య, భూమి మాధవి పలుసం పూలమ్మ,ఉంద్రాటి పాపయ్య, బత్తుల నరసింహ,పెద్ద బోయిన భీమరాజు, కోరబోయిన కిరణ్,గొలనుకొండ స్వామి, గూడూరు బుచ్చిరెడ్డి,గోగు కిష్టయ్య, చేకూరి రాములు, రొండి రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

• కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ -మోతె

మరోసారి అవకాశం ఇస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బోడబండ్లగూడెం అన్నారుగూడెం ఉర్లుగొండ రాందాస్ తండా కర్కాయలగూడెం ఇవాళ పురం మామిండ్లగూడెం తుమ్మల పెళ్లి ఉషాన బాధ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో కోదాడ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తాను ప్రజల కష్టనష్టాలను తెలిసిన వాడినని, తనను గెలిపించాలని అభ్యర్థించారు. దళితులందరికీ దళిత బంధు అందేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ టిఆర్ఎస్ మాజీ ఇంచార్జి కన్మంత రెడ్డి శశి రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు



శీలం సైదులు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పొనుగోటి నరసింహారావు కట్ట నరసయ్య మామిడి సీతారాములు సర్పంచ్ యుగంధర్ రెడ్డి నూకల మధుసూదన్ రెడ్డి ఆర్య లింగారెడ్డి కారింగుల శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు రమేష్ గంగులు మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సర్పంచి వీరస్వామి మేదరమెట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మీ బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

• కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -బొమ్మలరామారం



మీ బిడ్డగా మీ ఇంటికి వస్తున్న ఒక్కసారి అవకాశం ఇస్తే ఆలేరును రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మైసిరెడ్డిపల్లి హాజీపురం పకీర్ గూడెం, తిరుమల గిరి, నాగినేనిపల్లి బొమ్మల రామారం, మల్యాల, తర్వాతపురం, పాత రంగాపురం, కొత్త రంగాపురం, రామలింగంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. బొమ్మలరామారం మండలం అభివృద్ధికి నోచుకోకుండా ఉందని గత పది సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా పనిచేసిన గొంగడి సునీత రోడ్లను కూడా కనీసం వేయలేదన్నారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న మండలంలోని ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక మిగతా మండలంలో పరిస్థితి ఇంకా అధ్వానంగా ఉందని వారి ఆస్తులను పెంచుకోవడం పైన ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పైన లేదని ఇప్పుడు డబ్బుల సంచులతో ఓట్లను కొనాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అండెంసంజీవరెడ్డి, మండల అధ్యక్షులు మల్లేశం, మహిళా అధ్యక్షురాలు సునీత, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఆలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్, మర్రి కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్, నాయకులు రాజు నాయక్, పైలెట్ రాజేష్,రామస్వామి, ఈశ్వర్, భగవంతు రెడ్డి, చీర సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శకుడు కేసీఆర్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



భావితరాలకు మార్గదర్శకుడు గా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటాడని భువనగిరి ఎంఎల్ఏ పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నెమురగోముల ,మీది తండా ,బాగ్ దాయర ,రాయరావు పేట్ ,జమిలపేట్ ,జియపల్లి ,జియపల్లి తండా, గ్రామల్లో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మేజారిటి తో గెలిపించాలని అయన కోరారు. కేసీఆర్ సారద్యంలో రాష్టన్ని మరింత అభివృద్ధి పరుచుకోవడానికి అవకాశం ఉంధని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుదాకర్ గౌడ్, జెడ్పీటీసీ గోళి ప్రణిత పింగళ్ రెడ్డి, అయ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ మండల అధ్యక్షార్యధర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే

• కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకం రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామపంచాయతీ ఇద్దరు వార్డు సభ్యులు గురువారం బీఆర్ఎస్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని మునుగోడులో గెలిచేది కారు గుర్తునని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,జై కేసారం సర్పంచ్ కొర్పురి సైదులు,మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి,చిన్నం బాలరాజు,మెట్టు మహేశ్వర్ రెడ్డి వార్డు సభ్యులు పల్లె శ్రీకాంత్,ఎడ్ల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల అరుణ ఇంటింటి ప్రచారం



చౌటుప్పల్:మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 17వ వార్డులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. బీఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలే ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కూసుకుంట్ల స్రవంతి, రమ్య, సుర్కంటి నవీన్‌రెడ్డి, చింతల మహిపాల్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, కానుగు ప్రవీణ్, భీమిడి రాంరెడ్డి, నందగిరి వెంకటేశ్, పస్తం గంగరాములు, లింగస్వామి, శంకర్, యాట రవి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)తోనే నకిరేకల్ సమగ్రాభివృద్ధి



- ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సీపీఐ(ఎం)తోనే నకిరేకల్ సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. సీపీఐ(ఎం) నకరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులుతో కలిసి గురువారం మండల పరిధిలోని ఏపీ లింగోటం, ఎల్లారెడ్డిగూడెం చెరువుగట్టు, అవురవాణి, శేరుబావి గూడెం, దాసరిగూడెం కొండపాకని గూడెం, గోపలాయపల్లి ఏనుగుల దొరి నార్కట్ పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల హామీలు నీటి మూటలుగానే ఉన్నాయన్నారు. ప్రశాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలో రౌడీయిజం, గూండాయిజం పెంచిపోషించారన్నారు. నాటి కాంగ్రెస్ నేటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దొందుదొందే నకిరేకల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు ఇద్దరూ గెలుపు ఓటములతో సంబంధంలేకుండా దశాబ్దాలుగా ప్రజానమస్యల పరిష్కారంకోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జ చిన్న వెంకులు మనముందు ఉన్నాడన్నారు. ఆయన గుర్తు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. చేనేత, కల్లుగీత, గొర్రెలు మేకలు, మత్స్య, రజక, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, క్షౌర, వడ్డెర, బుడిగ జంగాలవృత్తుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం అని హామీ ఇచ్చారు. మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు తీసుకువచ్చి ఆదుకుంటాం అని చెప్పారు.రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకలుగా ఏర్పాటు చేయిస్తాం. ప్రతి మండల కేంద్రంలోపి హెచ్సీ ఆస్పత్రిని 40 పడకలుగా ఏర్పాటు చేస్తాం. 24 గంటలపాటు వైద్య సదుపాయంఅందుబాటులోకి తెస్తాం అని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చెరుకు పెద్దలు వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి మండల కమిటీ సభ్యులు గాలి నరసింహ కొప్పు శ్రవణ్ దండు రవి నన్నే సాబ్ శంకర్ రెడ్డి నాగరాజు శంకర్ శ్రీను లకపాక రాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

96శాతం పనులు పూర్తి చేశా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు 96 శాతం పనులు పూర్తి చేశానని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పల్లెపహాడ్, బండలపహాడ్ అక్కెనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దించాలని భావించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన సిపిఐ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. కేసిఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టినా ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ గెలిచే ప్రసక్తి లేదని ధీమా వ్యక్తం చేశారు. కరోనా సమయంలో తాను ప్రాణాలు తెగించి మరీ తిరిగానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాస్ చంద్రశేఖర్ మండల నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, గాయం శ్రీధర్ రెడ్డి ముద్దం అండాలు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

పలువురు కాంగ్రెస్‌లో చేరిక

బిఆర్ఎస్ బిజెపి పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఎస్ఎంసి చైర్మన్ మర్రి రాజ్ కుమార్ యాదవ్, జంగిలి లింగయ్య, ఎండి అక్బర్, ఎండి అన్వర్ ,ఎండి సోను, మర్రి రాములు, గొండ్యాల యాదయ్య, మర్రి బాల నర్సయ్య మర్రి యాదయ్య, గొండ్యాల సాయి, మర్రి బిక్షమయ్య, మర్రి కృష్ణయ్య ,మర్రి రాములు, మిడిదొడ్డి గణేష్ ,మిడిదొడ్డి శివశంకర్, చిరబోయిన సత్తయ్య, అక్కెనపల్లి వెంకన్న, మర్రి లింగమల్లు, దైదా నరేష్ ఉన్నారు.

హుజూర్‌నగర్ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మిని గెలిపించండి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నేరేడుచర్ల: హుజూర్ణగర్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మలు లక్ష్మిని గెలిపించాలని స్వతంత్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హుజూర్నగర్ ప్రజలను అభ్యర్థించారు. గురువారం నేరేడుచర్ల లోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించే బిజెపికి తెలంగాణలో స్థానం లేకుండా చేయాలన్నారు. సీపీఎస్ఱు రద్దు చేయకుండా తెలంగాణలో మాత్రం రద్దు చేస్తామని చెబుతున్న బీజేపీ ద్వంద వైఖరిని గమనించాలన్నారు. రైతుల అప్పులు మాఫీ చేయడం కానీ, రైతులకు చేయూతనివ్వటం చేతకాని వారు, లక్షల కోట్ల రూపాయల అప్పులను కార్పొరేట్లకు రద్దు చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి మెజార్టీ మతస్తులను మైనార్టీలపై ఉసిగొల్పి దేశ సమైక్యతకు అడ్డంకిగా మారుతున్న బిజెపిని ఓడించాలన్నారు రాష్ట్రంలోని దేశంలోని రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని చెబుతున్నానన్నారు. వామపక్ష పార్టీలు మాత్రమే ప్రజలకు, రైతులకు, శ్రామికులకు, ఉద్యోగులకు వారి సౌకర్యాల కోసం నిలబడతారన్నారు. అలాంటి కమ్యూనిస్టు లనే రానున్న ఎన్నికల్లో గెలిపించు కోవాలన్నారు. బీఆర్ఎస్ కూడా రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు సరిగా చెల్లించడం లేదన్నారు. (జిపిఎఫ్) ప్రావిడెంట్ ఫండ్ సకాలంలో చెల్లించలేని హీనస్థితిలో నేడు రాష్ట్రం ఉందన్నారు. ధనిక రాష్ట్రం నేడు అప్పుల కుప్పగా మారిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బీమా సొమ్మును మెచ్యూరిటైనా వాళ్లకు కూడా మెచ్యూరిటీ డబ్బులు సకాలంలో చెల్లించకుండా సంవత్సరాల తరబడి పెండింగ్లో పెడుతున్నారన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక ఓట్లతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షర్ల సంఘం కార్యదర్శి గుండా బిక్షపతి, సీఐటీయూ నాయకులు కుంకు తిరుపతయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎడ్ల సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించి సీపీఐ(ఎం) ను గెలిపించండి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



అవకాశవాద పార్టీలను ఓడించి సిపిఐ(ఎం) ను గెలిపించాలని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి,నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. గురువారం మండలంలోని గుడిమల్కా పురం, కోతులాపురం, అల్లందేవి చెరువు,గొల్లగూడెం,నాగం వారి గూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎర్రజెండా అభ్యర్థులను గెలిపిస్తే చట్టసభల్లో పేదల గురించి ప్రభుత్వాలను నిలదీస్తామన్నారు. బూర్జువా పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే వారి సొంత అభివృద్ధి కాంట్రాక్టుల కోసమే చట్టసభలను ఉపయోగించుకుం టారన్నారు. కమ్యూనిస్టులు లేని చట్టసభలు ప్రజా సమస్యల పరిష్కార ప్రస్తావన రావడం లేదన్నారు. పేద ప్రజల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడే సిపిఐ ఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం మునుగోడులో పోటీ చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు రాజకీయాలను వ్యాపారంగా మార్చారన్నారు. రాజకీయాలను భ్రష్ట పట్టిస్తున్నారు.డబ్బు సంచులతో వచ్చి పేదలను మోసగిస్తున్నారు. దోనూరు నర్సిరెడ్డి ని గెలిపిస్తే మునుగోడు నియోజకవర్గం లోని ప్రజా సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయన్నారు.నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు దోనూరు నిర్మల,నాయకులు ఉప్పలపల్లి బాలకృష్ణ, జనిగల నరసింహ,బద్దం సునీత మహేందర్ రెడ్డి, గుండు జంగయ్య,గుండు లింగస్వామి,గంగాదేవి బిక్షపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం

- బీఆర్ఎస్‌తోనే అందరికీ న్యాయం...

సునీత జగదీశ్ రెడ్డి ఇంటింటి ప్రచారం.

నవ తెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేటలో మంత్రి జగదీష్ రెడ్డి పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, ఆయన పనితనాన్ని గుర్తించి మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి గుంటకండ్ల సునీత జగదీశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డి కి మద్దతుగా గురువారం ఆరవ వార్డు లో గడపగడపకు ఆమె తిరుగుతూ బొట్టు పెడుతూ మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకుల పాలనలో సూర్యాపేట పట్టణంలో 14 రోజులకోసారి నీళ్లు వచ్చేవని, ఇప్పుడు మిషన్ భగీరథ పుణ్యమా అని రోజూ తాగునీళ్లు వస్తున్నాయన్నారు. మూసీ మురికి నీటి గోస తీర్చిన జగదీష్ రెడ్డి ని మరోసారి గెలిపించండి అని కోరారు.జగదీష్ రెడ్డి కంటే ముందు ఎమ్మెల్యేగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న తన పాలనలో ఏమీ అభివృద్ధి చేశాడో చెప్పగలడా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పైసా పనిచేయని నాయకులు మోసపూరిత మాటలతో అయోమయానికి గురిచేస్తున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని కోరారు.కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం అన్న సునితమ్మ అభివృద్ధి నిరోధకులతో జాగ్రత్త అంటూ ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్‌తోనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.కేసీఆర్ పాలన లో రాష్ట్రం సుభీక్షం గా ఉంటుందన్నారు. సూర్యాపేట అభివృద్ధి విషయంలో 2014 ముందు తర్వాత ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలే ఆలోచన చేయాలని కోరారు. ఈ నెల 30 న జరిగే పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జగదీష్ రెడ్డి ని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌ని గెలిపించండి

- కుంభం శ్రీరామ్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ చేయి గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి కొడుకు కుంభం శ్రీరాంరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దొనకొండ వనిత, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, యాట నాగరాజు, గుర్రాల శ్రీనివాస్, హేరాకార్ రమేష్, ఇమ్రాన్, గ్యాస్ చిన్న పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ 40 సంవత్సరాల క్రితం దళితులకు బీసీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను గుంజుకున్న వారిని అనాథలు చేసిన టిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఓడగొట్టాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని సీతా నగర్ న్యూ రాంనగర్ దళిత కాలనీ 23 వ వార్డు బ్రాహ్మణవాడ రెడ్డి వాడ పోచమ్మ వాడల్లో కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేరువేరుగా ప్రచారం నిర్వహించారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమలలో పడగల రేణుక ప్రదీప్, పట్నం వేణు, పోకల నాగరాజు, తోట మహేందర్, నువ్వుల రాజు, సిరిపంగా నాగరాజు, గోపె శివ, బల్లె శ్రీరాములు, కురుమ సుధాకర్, డాకూరి ప్రకాష్, చందుపట్ల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగాల్లేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

- తెలంగాణ - ప్రజల ఆకాంక్షలు

కర్తవ్యాల సదస్సులో

- ఎంపీ ఉత్తమ్, ప్రొఫెసర్ కోదండరాం



కోదాడరూరల్: ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటి కూడా ఉద్యోగాలు లేక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణం లోని ఎంఎస్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన 10ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కర్తవ్యాల సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన బీఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ విద్యార్థులే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు. స్వరాష్ట్రం లో తెలంగాణ ప్రజల ఏ ఒక్క ఆకాంక్ష నెరవేరలేదన్నారు.నియంతృత్వ విధానాలు తెలంగాణ రాష్ట్రంలో పాలకులు కొనసాగిస్తు న్నారని విమర్శించారు. నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు. విద్యార్థి నిరుద్యోగ యువత ప్రజాస్వామ్య హక్కుల కాపాడటం కోసం ఏకం కావాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తం పద్మావతి, మాజీఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి , తెలంగాణ ఉద్యమ నాయకురాలు బంగారు నాగమణి, ఎమ్మెస్ కళాశాల సీఈవో ఎస్ ఎస్ రావు, బండారు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఉండే మనిషిని ఎమ్మెల్యేగా గెలిపించండి

- సీపీఐ(ఎం)భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసి జిల్లా కేంద్రంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సీపీఐ(ఎం) గెలిపించాలని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ కోరారు. బుధవారం రాత్రి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పార్టీల నాయకులు ఎమ్మెల్యేలుగా గెలిచి హైదరాబాదులో మకాం వేస్తారని మళ్ళీ భువనగిరిలో ముఖం చూపించారని, అలాంటి వారికి ఓట్లు వేయవద్దన్నారు. బస్వాపురం రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఎన్నో పోరాటాలు చేసిందని సీపీఐ(ఎం) గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి, అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

హనుమాపురంలో ప్రచారం...

సిపిఎం పార్టీ అభ్యర్థి కొండమడుగు నరసింహులు గెలిపించాలని కోరుతూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ హన్వాపురము గ్రామంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ప్రజల గొంతుక అయిన సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, అన్నం పట్ల కృష్ణ, పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు మోటి ఎల్లయ్య, సిల్వర్ ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి కుకుట్ల కృష్ణ, నరాల చంద్రయ్య, ప్రజాసంఘాల నాయకులు గడ్డం వెంకటేష్, వీర్లపల్లి ముత్యాలు, మద్దెపురం బాల నరసింహ, మాటూరి కవితలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ..కర్ణాటక రాష్ట్రం గతే

- బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కర్ణాటక రాష్ట్రం గతే పడుతుందని,

ఆలేరు శాసనసభ్యురాలు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం , రైతులకు సక్రమంగా కరెంటు సరపర చేయకపోవడంతో, వరి పొలాలు ఎండుతున్నాయని చెప్పారు. ఆదేతరహాలో తెలంగాణ రాష్ట్రంలో రైతులకు మూడు గంటలు విద్యుత్తు సరిపోతుందని ప్రచారంలో చెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందే ఇలా మాట్లాడుతున్నారంటే, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇచ్చే మూటలకు, మాయా మాటలకు లోబడితే నష్టపోయేది మనమేనని వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నానని, తమా అమూల్యమైన ఓటు వేసి దీవించాలని ఓటర్లకువిజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్‌పార్టీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదే వీరేశం, మహిళా నాయకురాలు ఆడెపు రమాదేవి, మంచాల వీరేశం, మండల ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్,గుర్రం నర్సిములు, సట్టు తిరుమలేశ, ఎర్రగోకుల జాశ్వంత్, గొంగిడి యువసేన అధ్యక్షులు బిళ్ళకుదురు, రాజు తదితరులున్నారు.

గౌడ ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయండి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేర్ పట్టణం లోని దొంతిరి సోమిరెడ్డి గార్డన్ నేడు జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ కోరారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయములో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ ఆత్మీయ సమ్మేళనానికి రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు 3 మండలాల నుండి గౌడన్నలు అందురు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై గౌడ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయలని ఆయన కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,ఆలేరు మాజీశాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్ గౌడ్ తోపాటు గౌడ సంఘం నాయకులు హజరవుతారని తెలిపారు. ఈ సమావేశం లో రాజపేట ఎంపిపి గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మునిపల్ వైస్ చైర్మన్ మోరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, ఆరె యాదగిరి గౌడ్, మూటకొండూరు వైస్ ఎంపిపి ఇల్లెందు మల్లేష్, గౌడ్, పుట్ట మల్లేష్ గౌడ్, గనగాని శంకర్ గౌడ్, పాండవుల లక్ష్మణ్, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్ గౌడ్, పాండవుల భాస్కర్, కొనగాని వెంకటెష్, గడ్డమీది హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-బొమ్మలరామారం

బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి,బూత్ స్థాయి కమిటీ సభ్యులు మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన సంపత్ నవీన్ రెడ్డీ గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అందెం సంజీవ రెడ్డీ, బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎవరైనా ఖాయమని. నిరుపేద కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్, ఐలయ్య సేవలు చూసి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ వార్డు సభ్యురాలు, కాంగ్రెస్ పార్టీ మహిళ పట్టణ అధ్యక్షురాలు పాము. అనిత కాంగ్రెస్ కు రాజీనామా చేసి గురువారం డీసీసీబీచైర్మెన్ గొంగిడి. మహేందర్ రెడ్డి సమక్షంలో ఆయన నివాసం వద్ద కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి ఆమెను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు పుట్ట. మల్లేష్ గౌడ్,మాజీ సర్పంచ్ దాసి. సంతోష్, వార్డు కౌన్సిలర్. బేతి. రాములు, వార్డు అధ్యక్షులు నారాయణ.సిద్దులు, చింతకింది. సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

పైళ్లను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని మొగిలి పాక గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మత్స్యగిరి దేవస్థాన మాజీ చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆధ్యర్యంలో గురువారం గుంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు బిక్షపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ బిక్షపతి,పాల సంఘం చైర్మెన్ సత్తయ్య,ఉప సర్పంచ్ నర్సింహా,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి, జడిగే మహేష్, బిమనబోయిన మచ్చెందర్, జడిగే స్వామీ,ఖాసీం కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

- ఎక్సైజ్ శాఖ సిఐ బి నాగిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ బి నాగిరెడ్డి తెలిపారు. వారి వద్దనున్న 18.65 లీటర్ల మద్యం, సుమారు వీటి విలువ 11675 రూపాయలు, మారుతి షిఫ్ట్ విలువ మూడు లక్షలు రూపాయలు కాగా, మారుతి స్విఫ్ట్ కారును మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని తరలించిన అమ్మిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొంగిడి సునీతను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ మండలకేంద్రంలో గురువారం జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సారు.. కారు.. సర్కారు మనదే తెలియజేశారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని తెలిపారు. కెసిఆర్ కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో భాగంగా కెసిఆర్ పథకాలు ఈదేశంలో ఎక్కడా లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల రాజు, గజ్జల రాజు, నవీన్ కుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆలేరులో బీఆర్ఎస్‌దే గెలుపు

- డీసీసీబీచైర్మెన్ గొంగడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-బొమ్మలరామారం



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ముందుగానే వివిధ పార్టీల చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని డీసీసీబీచైర్మెన్ గొంగడి మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పలు గ్రామాల్లో కుమ్మరి శాలివాహన సంఘాల నుండి సుమారు వందమంది పైగా కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు బోనంకూర మల్లేశం, బేతాళ సత్తయ్య, ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు,యువకులు,భారీ ఎత్తున పార్టీలో చేరారు.అనంతరం మహేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్ నిలిచిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కుటుంబ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు పోలగోని వెంకటేష్ గౌడ్, బోనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామిడి రామిరెడ్డి,ఉట్ల రమేష్, మైలారం నరసింహ,సుదర్శన్, రాంబాబు, నాగేష్, బేతల పాండు, రాములు,అన్నారం యాదగిరి, బేతాళ బాలరాజు,బేతాళ పాండు,వివిధ గ్రామాల సంబంధించిన కుమ్మరి శాలివాహన సంఘం నాయకులు అన్నారం గణేష్, జాగిలాపురం మల్లేష్,అన్నారం నరసింహ, అన్నారం తిరుపతి, బేతాళ సాయి ,నెల్లూరు భాను, ప్రకాష్,తరిగొప్పుల రాజు, చీకటిమామిడి చంద్రమౌళి, బిక్షపతి ,మల్లికార్జున్, వెంకటేష్, మల్లేష్ ,కుమ్మరి కృష్ణ, రంగాపురం తిరుపతి, తదితరులు వివిధ గ్రామాల శాలివాహన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం విధులు నిర్వర్తించాలి

- ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి


నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం, ఎన్నికల నిర్వాహకులు, ప్రతి ఒక్కర్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఆలేరు శాసన సభ 97 ఎన్నికల అధికారి, ఆలేరు తహసిల్దారు, శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆలేరు పట్టణంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో , శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం లో 97 శాసనసభ ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో, జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపిఓ, ఎం.ఏ. సలీంతో కలిసి ఎన్నికల విధి నిర్వహణ గురించి పంచాయతీ సెక్రెటరీలకు, బీఎల్ఓలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలనుపాక, శారాజుపేట, టంగుటూరు గ్రామాలకు మహిళా ఉన్నతాధికారులు పర్యవేక్షించనున్నారని చేప్పారు.ప్రతి గ్రామంలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలన్నారు. ఓటర్ అవగాహన కొరకు, పుస్తకాలు పంపిణీ నిర్వహించాలని కోరారు.పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు, మిడ్ డే మిల్స్ ద్వారా ఎన్నికల సిబ్బందికి భోజన, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రెటరీలు రామకృష్ణ,శశి,మహేందర్,రాహుల్, సర్వర్, కనకరాజు, ఇంద్ర,చారి, రేణుక, శ్రీకాంత్, అంగన్వాడి టీచర్, బిఎల్ వోలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు గంజి బాలమణి, నకరికంటి అశోక్, ఎడ్ల నరేందర్ రెడ్డి, కర్రె రమేష్, పర్నే మాధవరెడ్డి, రవ్వ ఇస్తారి, తలారి నరసింహ, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం)ను గెలిపించండి



●డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డిని గెలిపించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ కోరారు. మండలంలోని పంతంగి,రెడ్డిబాయి,ఆరెగూడెం గ్రామాలలో గురువారం రెండో రోజు ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నరేంద్ర మోడీ ఆదానీ,అంబానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని తెలిపారు. బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ,అవకాశవాద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,కమిషన్లకు పాల్పడే బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లను ఓడించి అనునిత్యం ప్రజల మధ్య ఉండే ఎర్రజెండా ముద్దుబిడ్డ సీపీఐ(ఎం)అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటిదాకా ఏర్పాటు చేయని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మాజీ సర్పంచ్ చిర్క సంజీవరెడ్డి,అంతటి అశోక్,బోయ నరసింహ,వార్డు సభ్యులు చిర్కా అలివేలు, నాయకులు బోయ నరసింహ,బోయ యాదయ్య ఎస్.కె మదర్,చిట్యాల బుచ్చిరెడ్డి,కడగంచి రాజు, కందాల రవీందర్ రెడ్డి,నందగిరి వసంత,భీమిడి ప్రభాకర్ రెడ్డి,బద్దం అంజయ్య,గుడ్డేటి నరసింహ,నేరె డి మహేష్,రత్నం శ్రీకాంత్,నక్క లింగస్వామి,రాజు పెరియార్,సిద్ధగొని శ్రీకాంత్,రోడ్డ శివకుమార్,సుక్క శ్రీకాంత్,నక్క నాగరాజు,సిద్ధగోని సుశీల,యాదమ్మ, అంజమ్మ,రేష్మ,స్వాతి,సబిత,బోయ సాయికిరణ్, మానస,చింటు తదితరులు పాల్గొన్నారు

డబ్బులు, మద్యం ప్రలోభాలకు గురికావొద్దు

కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శాసనసభ ఎన్నికల నేపథ్యంలో డబ్బులు, మద్యమితర ప్రలోభాలకు ఓటర్లు గురికాకూడదని కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు మండలం శివలాల్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు గురువారం నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న బీర్ల. ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ప్రచారానికి మద్దతు తెలుపుతూ ఓటర్లను కలిశారు . ఇతర పార్టీలకు చెందిన వారు ప్రాలోభాలకి గురిచేస్తున్నట్లు ఐలయ్య దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా బీర్ల.ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తన గెలుపు కొరకు కృషి చేస్తూ, ఇతర పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలగం. యాదగిరిరెడ్డి, దూసరి. ఆంజనేయులు, శివలాల్ పాల్గొన్నారు .

ఎన్నికల నియమావళిని పాటించాలి

ఎన్నికల పరిశీలకులు బాలకిషన్ ముండా

ఐఏఎస్ వ్యయపరిశీలకులు విజయ్ నెట్కె

నవతెలంగాణ-తుంగతుర్తి



ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూపొందించిన నియమాలను తప్పకుండా పాటించాలని ఎన్నికల పరిశీలకులు బాలకిషన్ ముండా ఐఏఎస్,కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ నెట్ కే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నిర్వహించే ప్రచార సభలకు 24 గంటల ముందుగానే అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు నిరూపితమైతే వారిపై చర్యలు తప్పవు అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే వీడియో ఫోటోలు వాట్సప్ ద్వారా లేక సంక్షిప్త సందేశం ద్వారా ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయనటికే ఫోన్ నెంబర్. 08019224583 లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు.ఇట్టి ఫిర్యాదులను పరిశీలించి వెంటనే వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలన్నారు. ప్రతి అభ్యర్థి బ్యాంకుల ద్వారానే లావాదేవీలు జరపాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి. అసిస్టెంట్ ఎన్నికల అధికారి యాదగిరి రెడ్డి. డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మకాలపై దాడులు

నవతెలంగాణ-ఆలేరుటౌను

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా, ఆలేరు ఎక్సైజ్ అధికారులు, అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు ముమ్మరం చేశారు. ఆలేర్ ఎక్సైజ్ పరిధిలోని మొటకొండూరు మండలం తెర్యాల గ్రామంలో, ఆలేరు మండలం శ్రీనివాసపురంలో అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ, టి. దీపిక గురువారం విలేకరులకు తెలిపారు. 9.4 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు చెప్పారు. వీటి విలువ రు-10.000లు విలువ ఉంటుందని పేర్కొన్నారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ ఐ. మల్లేశం, నందిని , హెడ్ కానిస్టేబుల్ , శామీ కుమార్ , కానిస్టేబుళ్లు బాలరాజు,కీమ్యా నాయక్ ,చిన్న రంగయ్య , మంజుల , విజయలక్ష్మి , అనిత పాల్గొన్నారు.

ఎవరి ధీమా వారిదే..!

మొదటిపేజీ తరువాయి...

ప్రజలు తనను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని జయవీర్ విశ్వసిస్తున్నారు. తనను గెలిపిస్తే సాగర్లో ఆత్మగౌరవాన్ని చాటుతారని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల నియోజకవర్గంలో ప్రచారం చేపట్టారు.

నాగార్జున సాగర్ లో మొత్తం 2,33,2412 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,14,752మంది, మహిళలు 1,18,649 మంది, ట్రాన్స్‌జెండర్లు 20 మంది ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గెలుపోటములపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఏడాది ఆగస్టు ఒకటిన ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాతో పోలిస్తే ప్రస్తుతం ఓటర్ల సంఖ్య పెరిగింది. తుది జాబితాలో తేలిన లెక్క ప్రకారం నియోజకవర్గంలో 10,835 మంది కొత్త ఓటర్లు పేర్లు నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 4,978 మంది, 5,860 మహిళలు ఉన్నారు.

మున్సిపాలిటీల్లో వంద శాతం పోలింగ్ నమోదుకు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి...

తెలుపాలని, స్లిప్స్ తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్ పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలన్నారు. ఓటరు స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతి రోజూ ఎన్ని పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజక వర్గం వారిగా రిపోర్టులు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు 22 వ తేదీ నాడు రిటర్నింగ్ అధికారికి అందచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రీసోర్స్ పర్సన్స్, సూపర్వైజర్లు వార్డులలో ప్రజలకు ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించాలని, ఓటు వేయడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని తెలిసేలా అవగాహన కలిగించాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికల ప్రక్రియకు సి-విజిల్ యాప్ చాలా తోడ్పడుతుందనే విషయం ప్రజలకు తెలిసేలా తమ కార్యాచరణ ఉండాలని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై బాధ్యత గల పౌరునిగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందనే విషయాలను వివరించాలని, సి -విజిల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ ,హాలియాలో ఐటి దాడులు..!

మొదటిపేజీ తరువాయి...

సమీపంలోకి ఎవరిని అనుమతించడం లేదు. సోదాలు రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. మీడియాలో ఎమ్మెల్యే భాస్కర్ రావు, అతను తనయులు, మేనల్లుడు విజిలెన్స్ ఎస్పి శ్రీనివాసరావు ఇండ్లతో పాటు, రామ్ శ్రీ ఇన్ ఫ్రా టెక్, విఐకె సాఫ్ట్వేర్ కంపెనీలలో సోదాలు చేసినట్టు ప్రచారం జరిగింది. ఐటీ దాడులు మిర్యాలగూడ లో కలకలం రేపాయి.

వ్యాపారులపై దాడులు జరిగితే నాకేం సంబంధం

ఐటీ దాడులపై స్పందించిన బిఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్ రావు

వ్యాపారులపై ఐటి దాడులు జరిగితే నాకేం సంబంధం అని బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు స్పందించారు. . ఎక్కడో వ్యాపారస్తుల మీద రైడ్ జరిగితే నాకేం సంబంధం అన్నారు. వైదేహి టౌన్షిప్ లో తనకు సొంత ఇల్లు లేదని చెప్పారు నా బంధువుల పైన గానీ నా కురుమారుల ఇంట్లో గాని ఐటీ సోదాలు జరగలేదన్నారు. నాపై ఐటి దాడులు జరిగితే నేనెందుకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని చెప్పారు. నాకు పవర్ ప్లాంట్ లు ఉన్నాయని మాట అపోహ మాత్రమేనని అన్నారు. నా పైన ఐటీ సోదాలు జరుగుతున్నాయి అన్న ప్రచారాన్ని ప్రజలు నమ్మకూడదన్నారు. నాపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని దయచేసి మానుకోవాలని సూచించారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండాలి

నవతెలంగాణ-రామన్నపేట



చట్ట సభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా నియంతృత పోకడలు నిర్దిస్తున్నాయని, ప్రజల గొంతుక లేకుండా పోతుందని అందుకే కమ్యూనిస్టులను చట్టసభల్లోకి పంపాలని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, మండల నాయకులు వనం ఉపేందర్, వేముల సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లంకి, కక్కిరేణి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించి బొజ్జ చిన్న పెంకులు ను అసెంబ్లీకి పంపాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనసభలు అర్థవంతమైన ప్రజా సమస్యలపై చర్చ నిర్వహించకుండా సమయాన్ని వృధా చేస్తున్నాయని, కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే ప్రజా సమస్యలపై చర్చించడానికి పట్టుపడతారని ప్రజల తరపున గొంతు ఎత్తుతారని వారు అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్లో ఉండే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టులను గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఆవన గంటి నగేష్, బర్ల బాబురావు, మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల సుక్కమ్మ, వరికుప్పల రమేష్, తదితరులున్నారు.

మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

- విస్తృత ప్రచారంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా మీ బిడ్డగా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని తాళ్లగడ్డ, రాంనగర్, షాబునగర్, గాంధీ నగర్, మెదర బజార్, విద్య నగర్, హౌసింగ్ బోర్డ్, ఈదులగూడెం ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని ప్రాంతాలలో మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు. హారతులు పట్టి ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారు. అడుగడుగునా ప్రజలు ఎదురొచ్చి నిరాజనాలు పలుకుతున్నారు. అన్నా మేమంతా నీ వెంటే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజలకు మాయమాటలు చెప్పి పదవులు పొందాలని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని తన హయాంలో చేసిన అభివృద్ధిని ఇప్పుడు భాస్కర్ రావు తాను చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. అందరివాడిగా తనని ఆదరించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు పరుశురాములు, రాగిరెడ్డి మంగా రెడ్డి, జగన్ నాయక్, వదూద్, కరీం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

సొరంగం పూర్తి చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ విఫలం

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా నల్లగొండ జిల్లా శాశ్వత నీటి పరిష్కారమైన ఎస్ఎల్బీసీ సొరంగమార్గం పూర్తి చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) నల్గొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం చందనపల్లి, సూరారం, రామారం, అన్నారం, అన్నారెడ్డి గూడెం, వెలుగుపల్లి, రసూల్ పురం, ముషంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తు గడపగడపకు తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి, పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నల్లగొండ జిల్లా శాశ్వత కరువు నివారణ భాగమైన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి రైతాంగాని ఆదుకోవడంలో విఫలం చెందాయని అన్నారు. నేటికీ ముంపు గ్రామాలైన చందనపల్లి యువకులకు పూర్తిగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని ఆరోపించారు. ముషంపల్లి ఏరియా గ్రామాలలో చిన్న నీటి కాలువలు తీసి ప్రతి ఎకరాకు నీరందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు రైతులు పేదలు అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రణాళిక సీపీఐ(ఎం) రూపొందించిందని అన్నారు. ప్రజలు ఆదరించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, మండల కార్యదర్శి నలుపు రాజు సైదులు, కొండ అనురాధ, నాయకులు కొండ వెంకన్న, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ కుమార్, పోలే సత్యనారాయణ, కోట్ల అశోక్ రెడ్డి, కుడుతాల భూపాల్, ముసుకు బిక్షం, జానయ్య, యాదయ్య, ఉప్పుల గోపాలు, దొండ కృష్ణారెడ్డి, అంజయ్య, మురళి, చారి, బక్కయ్య, వెంకులు, నకిరేకంటి జానయ్య, గోలి చంద్రయ్య, కుందారపు సైదులు, గాదరి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. ప్రజా సేవకునిగా పనిచేస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

'వలిగొండ మండలం పుట్టి పెరిగిన బిడ్డను మీ ప్రాంత వాడిని మీ



సమస్యలపై అవగాహన ఉన్నవాడిని ఒక్కసారి నన్ను భువనగిరి ఎమ్మెల్యే ఒక్క ఛాన్స్ ఇవ్వండి ప్రజా సేవకుడిగా పని చేస్తా అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా' అని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలక కేంద్రంలో వార్డులలో 12,13. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథంపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 2018 ఎన్నికలలో పైళ్ల శేఖర్ రెడ్డి కి ప్రజలు అవకాశం ఇచ్చారు ఈ ప్రాంతానికి చేసిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఉపాధి, ఇండ్లు ,కాలువల ద్వారా వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాయన్నారు. 2018 సంవత్సరంలో ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ప్రజలకే బాధ వచ్చినా నేనున్నానని ధైర్యం ఇచ్చి కరోనా కష్టకాలంలో అంబులెన్స్ ఆక్సిజన్ సదుపాయం కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే అన్ని సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పతి గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టే ఆరు గ్యారెంటి పథకాలను వివరించి ఓటు వేసేలా వారిని చైతన్యం చేయాలన్నారు. అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీ నుండి అంకం పాండు గంజి అంజయ్య శ్రీరాములు పరమేష్ రమేష్ రమేష్ భద్రాద్రి యూత్ సభ్యులు దేశ్ముఖ గ్రామం 15 మంది వార్డు సభ్యునితో పాటు నాయకులు అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి సింగల్ విండో వైస్ చైర్మెన్ సామ మోహన్ రెడ్డి కర్నాటి బాలరాజు భారత లవ కుమార్ సూరపల్లి రమేష్ ,శంకర్, ఉప్పలయ్య,



స్వామి, సూరపల్లి రమేష్ ,చందు, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-వేములపల్లి

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి, ఐటీ దాడులంటూ తనపై చేసిన అబద్ధ ప్రచారాలను నమ్మొద్దని మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. గురువారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, శెట్టిపాలెం, వేములపల్లి, బుగ్గ బావిగూడెం, తిమ్మారెడ్డి గూడెం, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని మళ్లీ గెలిపించినట్లయితే ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు .కొంతమంది కావాలని నాపై ఐటి దాడులు చేస్తున్నారంటూ ప్రచారం చేస్తున్నారని ఇది ప్రతిపక్షాల కుట్ర అన్నారు. ఐటీ దాడులు జరిగినట్లయితే ప్రచారంలో నేను ఎలా పాల్గొంటున్నానని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ నాయకులు చిర్ర మల్లయ్య, జెడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కట్ట మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మునీశ్వర్, శంకర్, సర్పంచులు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులపై దాడులు జరిగితే నాకేం సంబంధం

ఐటీ దాడులపై స్పందించిన బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కర్ రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యాపారులపై ఐటి దాడులు జరిగితే నాకేం సంబంధం అని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ దాడులపై ఆయన స్పందించారు. ఎక్కడో వ్యాపారస్తుల మీద రైడ్ జరిగితే తనకేం సంబంధం అన్నారు. వైదేహి టౌన్షిప్‌లో తనకు సొంత ఇల్లు లేదని చెప్పారు. తన బంధువుల పైన గానీ తన కురుమారుల ఇంట్లో గాని ఐటీ సోదాలు జరగడం లేదన్నారు. తనపై ఐటి దాడులు జరిగితే తానెందుకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తానని చెప్పారు. తనకు పవర్ ప్లాంట్‌లు ఉన్నాయన్న మాట అపోహ మాత్రమేనన్నారు. తనపైన ఐటీ సోదాలు జరుగుతున్నాయి అన్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సూచించారు.



అభివృద్ధి ,సంక్షేమ పథకాలే కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిని చేస్తాయి

- బీఆర్ఎస్ అభ్యర్థి.గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-నూతనకల్

కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ,అభివృద్ధి పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపించి రాష్ట్రంలో వారి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేస్తాయని తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మాచినపల్లి,బికుమళ్ళ,పెదనెమిల,కొత్తతండా,దిర్శనపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కెసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత దేశంలోనే ఒక్క కేసీఆర్ కే దక్కిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నాయకులు కేసీఆర్ వైపే చూస్తున్నారని,అందరికీ కేసీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు.అన్ని వర్గాల ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉండేవిధంగా చేసిన కేసీఆర్ కు మరోసారి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎతుంగతుర్తి నియోజకవర్గం త్రాగు నీరు,సాగు నీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడిన పరిస్థితి నుండి నేడు తాగునీటిని, సాగునీటిని అందించి నీటి బాధ నుంచి విముక్తి కలిగించామని అన్నారు.నియోజకవర్గంలోని అర్హులైన ప్రజలందరికీ కల్యాణ లక్ష్మి,రైతుబంధు, దళిత బందు వంటి, గృహలక్ష్మి వంటి పథకాలను అందించామని అభివృద్ధిని చూసి ఈ నెల 30న జరిగే ఎన్నికలలో ఓటు వేసి మరొకసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు.అనంతరం వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని పార్టీ కండువాలు ఆహ్వానించారు. చేరిన వారిలో గౌడచర్ల నరేష్, మోజేష్, నల్లేడ తిరుమల్ రెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్,ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి,పిఏసి ఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్,చూడి లింగారెడ్డి రామసహాయం జనార్దన్ రెడ్డి అనుపమ్ రెడ్డి,కప్పల రామ్మూర్తి, సర్పంచులు కుందన అక్కమ్మ భద్రాచలం, బాదావత్ సావిత్రి చక్రధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలో ఒకటవ వార్డులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు గడ్డం ఎల్లస్వామిని ఓటేసి గెలిపించామని మునుగోడు నియోజవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కోసం 560 కోట్లతో అభివృద్ధి చేసిన కూసుకుంట్ల కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు . మరోసారి అవకాశం ఇస్తే నియోజవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈనెల 30న జరిగే పోలింగ్లో కారు గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి , ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , మండల సీనియర్ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి , పందుల శ్రీను , పాలకూరి నరసింహ గౌడ్, దుబ్బ రవి, పందుల లింగస్వామి , దుబ్బ రాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆపార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరరు. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బొమ్మల రామారం మండలం రంగాపురం గ్రామం నుండి 150 మంది, మల్యాల గ్రామం నుండి 150 మంది,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి లోని గంగ పుత్ర సంఘం నుండి 200 మంది,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యువజన నాయకులు పార్టీలోకి 50 మంది,ఆలేరు మండలం కొలనుపాక గ్రామం బుడిగ జంగాలు 150 మంది పార్టీలో చేరినట్లు మహేందర్రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడులు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బీఆరెస్ పార్టీ ముసుగులో కొందరు నాయకులు దాడులు చేస్తే సహించేదిలేదని నందికొండ మున్సిపాలిటీ 7వ వార్డు బీఆరెస్ కౌన్సిలర్ నిమ్మల ఇందిరా గౌడ్ అన్నారు.గురువారం హిల్ కాలనీలోని ఆమె నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గత సోమవారం మాపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేశారని ఇలాంటి ఘటనలు పునరావృత్తం అయితే సహించేది లేదని అన్నారు.నా వార్డులో కొందరు నాయకులు అనవసరంగా కల్పించుకుని మాపై పెత్తనం చాలయిస్తే ఇంకా మీదట ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.నా కుటుంబం మొత్తం బిఆరెస్ పార్టీ కె అంకితమని పార్టీ మారేదిలేదని చిన్నచిన్న విభేదాలను పట్టించ్చుకొనని,మంచి మనసున్న ముఖ్యమంత్రి దొరకడం కష్టమని బిఆరెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కష్టపడి పనిచేస్తున్నామని కేసీఆర్ హ్యాట్రిక్ సి.ఎం కావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఅరెస్ నాయకులు నిమ్మల కొండయ్య గౌడ్ పాల్గొన్నారు.

మునుగోడు గడ్డ రాజగోపాల్ రెడ్డి అడ్డ

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు గడ్డ రాజగోపాల్ రెడ్డి అడ్డా అనే విధంగా అత్యధిక మెజార్టీ గెలుపొందే విధంగా మునుగోడు ప్రజలు తీర్పు ఇవ్వాలని అతని సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి కోరారు. గురువారం మండలంలోని చల్మెడ, కొంపెల్లి, చీకటిమామిడి , మునుగోడు లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రచార నిర్వహించి మాట్లాడారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి 560 కోట్ల నిధులు వచ్చినది వాస్తవం కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్, డిసిసిబి డైరెక్టర్, మునుగోడు పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సర్పంచులు జాల వెంకన్న యాదవ్, తాటికొండ సంతోష సైదులు, జక్కల శ్రీను యాదవ్, మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య, అన్వర్, జిట్టగొని సైదులు, అమర్ పటేల్, కాంగ్రెస్, సిపిఐ జిల్లా మండల నాయకులు ఉన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం నాగార్జునసాగర్ లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్.ఐ సంపత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని జెన్కో బి కాలానికి చెందిన బండి అరుణ భర్త వెంకటరాములు భర్త వేధింపులు తాళలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7గంటల సమయంలో విషయం తెలుసుకుని అక్కడికి చేరుకొని మృతురాలిని పోస్టుమార్టు నిమిత్తం స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు తరలించడం జరిగిందని తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని మృతురాలి తల్లి దాసరి నరసమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వీరేశం గెలుపునకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలంటూ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి గురువారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 6వవార్డ్ వెంకటాపురంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడల చిన్న మల్లయ్య, చేపూరి యాదయ్య, జిట్టా చంద్రకాంత్, జేరిపోతుల సత్యనారాయణ, సాగర్ల గోవర్ధన్, కాకులారపు బొర్రారెడ్డి ,కుమిడాల నర్సిరెడ్డి, ఎల్ల మల్లేష్, పాల శివ, నారబోయిన శ్రీశైలం, నారబోయిన కుమార్, నారబోయినసత్యనారాయణ, బొమ్మగోని విశ్వనాథం, బొమ్మగోని సత్యనారాయణ, బొమ్మగోని విష్ణు, చింతపల్లి సాయి, కట్ట నవీన్, చిర్రబోయిన సత్తయ్య, చిర్రబోయిన మల్లేష్, అవిశెట్టి క్రిష్ణ, అవిశెట్టి శ్రీశైలం, హరి కుమార్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి, సత్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

నల్లగొండను బంగారు గడ్డగా మారుస్తా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేవలం ఐదేళ్ళ కాలంలోనే కరోనా మహమ్మారిని ఎదిరించి నల్గొండను అభివృద్ధి గడ్డగా మార్చానని , మరో దఫా గెలిపిస్తే నల్గొండను అభివృద్ధిలో బంగారు గడ్డగా మారుస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి, మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మట్టి రోడ్లకు కూడా నోచుకోని ఈ పల్లెలన్నీ నేడు సిమెంట్ రోడ్లతో కళకళలాడుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ నాయకులు 20 ఏళ్లుగా చేసిన అభివృద్ధి ఏం లేకనే ప్రజల మధ్య డబ్బు సంచుల చిచ్చు పెడుతున్నారని వాళ్ళకు అది తప్ప మరోటి తెలియదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ సారధ్యంలోనే సంక్షేమ ఫలాలు అందుతాయని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి ఎంపీపీ పోకల విద్య రాజు, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పాలుబట్ల బాపయ్య , మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, వైస్ ఎంపీపీ లు సూదిరెడ్డి సుమలత శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, కందుల రేణుక లక్ష్మయ్య, ఎంపీటీసీ వెన్న గోవర్ధనమ్మ , మాడ్గులపల్లి మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు కొండ్ర స్వరూప, సర్పంచులు బొర్రొజు సైదమ్మ సైదులు, బెల్లి శ్రీను, శివ, యర్రమాద కవితా నరేందర్ రెడ్డి, నాగయ్య, సిరిగిరి పద్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్రలో భాగంగా చింతకుంట్ల, పెండ్లిపాకల, గుడి తండా, పకీర్ పురం, కోర్రోని తండా, డిఎం కుంట, వర్ధమాన గూడెం, చెన్నంనేనిపల్లి ధోనియల చిన్న అడిచర్లపల్లి, గౌరీకుంట తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అటువంటి హామీలన్నిటిని పూర్తిగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడితే దేవేందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, నాయిని మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, సిరాజ్ ఖాన్ , ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి ప్రచారం


నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండ పట్టణంలోని 25, 37 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల జానకి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, అబ్బగోని కవిత, కేసాని కవిత, దుబ్బ రూప, వంగాల సుమతి, జూలకంటి స్వాతి, ఆంగోతు మాధవి, షహనాజ్ పర్వీన్, కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి ,శ్రీనివాస్ పురుషోత్తం, లక్ష్మణ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని ఏనుగుల దొరి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ వి నాయకులు మహేశ్వరం శోభన్ బాబు సోదరీమణి చింతల లింగమ్మ - ఇటీవల మరణించిన విషయం తెలుసుకొన్న బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు మానవతదృక్పథంతో వారికీ గురువారం 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు వితరణ చేశారు .ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ నాయకులు వల్లమల్ల సూర్యప్రకాశ్, వంగాల సాయి చరణ్, కొండగడప చింటు, కన్నెబోయిన రాకేష్, సునీల్, రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



కూసుకుంట్లను గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-చండూరు

బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఆరో వార్డులో 206 బూతులో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు అధ్యక్షుడు పున్న సైదులు బీఆర్ఎస్ అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుతం నియోజకవర్గ అంతా అభివృద్ధిలో పరుగులు పెడుతుంది అన్నారు. త్వరగా పనులు పూర్తి కావాలంటే, అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలకాటి వెంకటేశం, ఏషాల వీరేశం, పున్న వెంకటేశం, కోన్ రెడ్డి శ్రీను, గంజి వేణు, గుర్రం రాము, గడ్డం రవి, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం. నాగేశ్వరావు లు తనిఖీ చేశారు. వానాకాలం 2023-24 సీజన్ కు సంబంధించి నల్లగొండ మండలంలోని రసూల్ పూర్, జీకే అన్నారం, ముషంపల్లి, వెలుగు పల్లి గ్రామాలలోని పిఎసిఎస్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్ఓ మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నందున పట్టాలతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపరచాలని, కొనుగోలు ను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాని ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేసేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ పూర్తి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల విధులలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి. కర్ణన్,కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సమక్షంలో మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలింగ్ ప్రక్రియ లో బాగంగా ఎన్నికల విధులు నిర్వర్తించే మైక్రో అబ్జర్వర్లను ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజక వర్గాల కు కేటాయించారు. మొత్తం ఈ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, అర్. కన్నన్, అవినాష్ చంపావత్, సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ మాట్లాడుతూ, ఎన్నికల విధులకు నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న 417 మంది ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లుగా(10 శాతం రిజర్వ్ కలిపి) నియమించామని తెలిపారు. విధులు కేటాయించిన మైక్రో అబ్జర్వర్లు ఆయా నియోజకవర్గాలలో పనిచేస్తున్న వారు, నివాసం ఏర్పాటు చేసుకున్న నియోజకవర్గం వారు, ఓటు హక్కు కలిగి ఉన్న



నియోజకవర్గానికి కాకుండా ఇతర నియోజకవర్గాల్లో మైక్రో అబ్జర్వర్లుగా సాఫ్ట్ వేర్ ద్వారా కేటాయింపు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఆర్ఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి బిక్షపతి, అసిస్టెంట్ నోడల్ అధికారి గణపతి రావు, శిక్షణ నోడల్ అధికారి వెంకయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు



నవతెలంగాణ-చండూరు

తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ధోని పాముల జోగిగూడెం తుమ్మలపల్లి తిమ్మారెడ్డి గూడెం, బంగారిగడ్డ తదితర గ్రామాలలో తిరిగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. గ్రామ గ్రామాన మహిళలు, పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులతో స్వాగతం పలికారు. మూడున్నర సంవత్సర కాలంలో ఏ ఒక్క నిధులు కూడా కేటాయించలేదన్నారు. నా రాజీనామా తోనే మునుగోడు నియోజకవర్గానికి కెసిఆర్ 570 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి పేదవాళ్ళకి న్యాయం జరుగుతుందన్నారు. ఇంకా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. . కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారు గ్యారంటీ కార్డు పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణను ఇచ్చింది తల్లి సోనియమ్మ అని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా మకు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా ఇప్పటివరకు చెక్కుచెదరలేదని, కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు నిర్మించిన పిల్లర్లు కుంగిపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనన్నారు. అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నబ్బమ్ తూకి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్న కైలాస్ నేత సర్పంచ్ కోడి గిరిబాబు, వెంకట్ రెడ్డి, సప్పిడి రాములు, ఎంపిటిసి పల్లె వెంకన్న, సిపిఐ నేతలు నల్ల రాజు రామలింగయ్య, సతీష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఓటును అమ్ముకుంటే ఐదేండ్లు అధోగతే

ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి జైభారత్ ఉద్యమం అభినందనీయం
రిటైర్డు ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్
డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా..శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని రిటైర్డు ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.నాయకులు పుట్టుకొచ్చేది సామాన్య ప్రజల ఓట్లతోనే అని అట్లాంటి అత్యంత ప్రభావవంతమైన ఓటుని నోటుకి అమ్ముకుంటే మనకి మిగిలేది అధోగతేనని హెచ్చరించారు. అణగారిన వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ చేపట్టడం అభినందనీయం తెలిపారు.గురువారము నల్గొండ పట్టణంలో ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, రిటైర్డుఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి సుధాకర్, ఖదిజ్ఞాసి వీరయ్య, ఖదిజ్ఞాసి విష్ణుమూర్తిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చోలేటి ప్రభాకర్ మాట్లాడారు.జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల మాట్లాడుతూఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తృతమైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొంక అశోక్ కుమార్, వి. యాదగిరి, జోగు వెంకటేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జాతీయ పత్రికా దినోత్సవం మండల కేంద్రంలోని శ్రీ చేతన స్కూల్లో గురువారం ఆ పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి మండల పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి .సాదత్ అలీ మాట్లాడుతూ పత్రికలు మీడియా సమాజానికి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సమస్యల పట్ల పరిష్కారం కోసం, ప్రజలను చైతన్య పరిచేందుకు వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్యని పేర్కొన్నారు. సన్మానం పొందిన వారిలో జర్నలిస్టులు భాషెట్టి శ్రీనివాస్, దేవర శెట్టి నారాయణ, శివ శంకర్, సురిగి కృష్ణ, రాధారపు రమేష్, కొమ్ముగిరి వెంకట్ రెడ్డి సంతోష్ ,చందు, బండారు రాంబాబు, పసునూరి చంద్రశేఖర్ ఉన్నారు.

అక్రమ ప్లాట్లు పొందిన లబ్ధిదారులపై నేడు విచారణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీఓ నెంబర్ 59 ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ప్లాట్లు పొందిన కొందరు లబ్ధిదారులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శుక్రవారం విచారించనున్నారు. ఇప్పటికే సంబంధిత లబ్ధిదారులకు నోటీసు జారీ చేశారు. నోటీసులు అందుకున్న సంబంధిత లబ్ధిదారులు నేడు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లోని జెసి చాంబర్ వద్ద జరగనున్న విచారణకు హాజరు కావాల్సి ఉంది. లబ్ధిదారులతోపాటు బినామీలు కూడా హాజరు కానున్నట్లు తెలిసింది. అయితే అక్రమంగా ప్లాట్లను పొందిన లబ్ధిదారులు ఒకవేళ గైర్హాజరైనా కూడా వెంటనే అధికారులు ప్లాట్ల రద్దుకు సిఫార్సు చేయనున్నారని సమాచారం. ఇది ఇలా ఉంటే మరోపక్క జర్నలిస్టు మిత్రులంతా శుక్రవారం ఉదయమే 10.30 గంటలకు కలెక్టరేట్‌కు రావాలని హౌసింగ్ సొసైటీ పిలుపునిచ్చింది. అదే రోజు సాయంత్రం అక్రమంగా ప్లాట్లు పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిందిగా అధికారులు, జిల్లా ఎస్పీకి సిఫార్సు చేయనున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా అక్రమ ప్లాట్లు వ్యవహారం విచారణకు వచ్చిందని, అయితే ప్లాట్లను రద్దు చేస్తూ, అక్రమంగా ప్లాట్లు పొందిన లబ్ధిదారులపై అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో అని జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

సీపీఐ, కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-డిండి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కాంక్షిస్తూ సీపీఐ, కాంగ్రెస్ నాయకులు డిండి మండలంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గురువారం డిండి మండలం బొగ్గులదోన, కళ్యాతండా, ప్రతాప్ నగర్, గ్రామాలలో మిత్ర పక్షాల నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కొరకు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ మండల నాయకులు ఆంగోత్ గోపాల్ బి.ఆర్.ఎస్ పార్టీ కి రాజీనామా చేసి బ్లాక్ కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జరుపల లక్ష్మీ తిరుపతినాయక్, తూం వెంకట్ నారాయణరెడ్డి, సర్వన్ నాయక్, గడ్డమీద సాయి, చెన్నయ్య, లక్ పతినాయక్, పున్న దినేష్, భద్యనాయక్, సిపిఐ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, తూం బుచ్చిరెడ్డి, ఎండి మైనొద్దీన్, బొల్లె శైలేష్, నూనె వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి శ్రీనయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదబాధితునికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, శ్రీనాధపురం గ్రామంలో మద్దెల శ్రీను బైక్ మీద వెళ్తూ ప్రమాదవశాత్తు జారీ కింద పడి కాలు, నడుముకు గాయాలయ్యాయి. దాంతో కొన్నిరోజుల నుండి మంచానికే పరిమితం అయ్యి బాధపడుతున్నాడని తెలుసుకుని గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ పాండు రంగారెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం చేశారు. వీరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీమల కోటయ్య,కాలం చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కాలం రాంచంద్రారెడ్డి,కాలం శేఖర్ రెడ్డి,కాలం కృష్ణారెడ్డి, కాలం యాదగిరి రెడ్డి,మద్దెల పరుశురాములు, మద్దెల వెంకన్న, మద్దెల వెంకటేశ్వర్లు, కాలం రాంరెడ్డి,బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి,గాలి నరేందర్ రెడ్డి, మొయిన్ పాషా, గజ్జల శివానంద రెడ్డి, యాదయ్య, బ్రహ్మాచారి, శ్రీనాథపురం గ్రామస్తులు మరియు మహిళలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన అనిల్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



కేటీఆర్ పిలుపుమేరకు నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త కడారి అంజయ్య యాదవ్ నేతృత్వంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటుకాగానే పార్టీ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలాలని కోరారు. తన సేవలను ఉపయోగించుకుంటామని హామీ ఇస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కేటీఆర్ చెప్పారని తెలిపారు. ఈయన వెంట రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యావంతుల వేదిక ప్రెసిడెంట్ ఆలే వెంకట నారాయణ, గొర్రెల కాపరుల సంఘం మండల అధ్యక్షుడు మన్నెం శ్రీనివాస్ యాదవ్, కోటి తదితరులు వున్నారు.

'చిరుమర్తిని అధిక మెజార్టీతో గెలిపించండి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో మూడో వార్డు, పదవ వార్డు, పన్నెండో వార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా సంజయ్ దాస్ మాట్లాడారు. మూడో సారి కూడా ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు యాదవ్, అర్ధం వెంకట్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు జోగు అశోక్, కొల్లోజు శ్రీనివాస్, ఏనుగు నర్సిరెడ్డి, కూనూరు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని చింతపల్లి తండాకు చెందిన వైఎస్ఆర్‌టిపి మండల అధ్యక్షులు జటావత్ రాజశేఖర్ నాయక్ గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు సమక్షంలో 500మంది కార్యకర్తలతో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారముగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. నియోజకవర్గంలో నోముల భగత్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.

చిరుమర్తి తనయుడి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయం కోసం తనయుడు, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ చిట్యాల మున్సిపాలిటీ 10వ వార్డులో యువతతో కలిసి గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మంత్రులు జగదీష్ రెడ్డి, కేటీఆర్ సహకారంతో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలియచెప్పారు. ఆయనతోపాటు ప్రచారంలో నాయకుడు సిల్వేరు శేఖర్, గ్రంథాలయ చైర్మన్ నరసింహ, పట్టణ కోశాధికారి శివ ప్రసాద్, శంకర్, సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ గేట్ పదో వార్డ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ గౌని గీత జంగయ్య గౌడ్, మైనార్టీ నాయకులు గౌస్ పాషా,అనంతుల అనంతుల రామకృష్ణ గౌడ్, సిపిఐ నాయకులు కురుమేటి కృష్ణయ్య,చిన్న రాములు, చిక్కొండ సాయి, బుర్రి యాదయ్య గౌడ్, వార్డ్ సభ్యులు పోలమోని అయోధ్య, దండేటి కార్ నరేష్, గండేటి నాగరాజు, కేతావత్ కిషన్ నాయక్, శ్రీను నాయక్, అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జాతీయ పత్రికా దినోత్సవం మండల కేంద్రంలోని శ్రీ చేతన స్కూల్లో గురువారం ఆ పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి మండల పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి . సాదత్ అలీ మాట్లాడుతూ పత్రికలు మీడియా సమాజానికి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సమస్యల పట్ల పరిష్కారం కోసం, ప్రజలను చైతన్య పరిచేందుకు వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్యని పేర్కొన్నారు. సన్మానం పొందిన వారిలో జర్నలిస్టులు భాషెట్టి శ్రీనివాస్, దేవర శెట్టి నారాయణ, శివ శంకర్, సురిగి కృష్ణ, రాధారపు రమేష్, కొమ్ముగిరి వెంకట్ రెడ్డి సంతోష్ ,చందు, బండారు రాంబాబు, పసునూరి చంద్రశేఖర్ ఉన్నారు.

అక్రమ ప్లాట్లు పొందిన లబ్దిదారులపై నేడు విచారణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీఓ నెంబర్ 59 ని అడ్డం పెట్టుకొని అక్రమంగా ప్లాట్లు పొందిన కొందరు లబ్దిదారులను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శుక్రవారం విచారించనున్నారు. ఇప్పటికే సంబంధిత లబ్దిదారులకు నోటీసు జారీ చేశారు. నోటీసులు అందుకున్న సంబంధిత లబ్దిదారులు నేడు ఉదయం 11 గంటలకు కలెక్టరేట్లోని జెసి చాంబర్ వద్ద జరగనున్న విచారణకు హాజరు కావాల్సి ఉంది. లబ్దిదారులతోపాటు బినామీలు కూడా హాజరు కానున్నట్లు తెలిసింది. అయితే అక్రమంగా ప్లాట్లను పొందిన లబ్దిదారులు ఒకవేళ గైర్హాజరైనా కూడా వెంటనే అధికారులు ప్లాట్ల రద్దుకు సిఫార్సు చేయనున్నారని సమాచారం. ఇది ఇలా ఉంటే మరోపక్క జర్నలిస్టు మిత్రులంతా శుక్రవారం ఉదయమే 10.30 గంటలకు కలెక్టరేట్‌కు రావాలని హౌసింగ్ సొసైటీ పిలుపునిచ్చింది. అదే రోజు సాయంత్రం అక్రమంగా ప్లాట్లు పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిందిగా అధికారులు, జిల్లా ఎస్పీకి సిఫార్సు చేయనున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా అక్రమ ప్లాట్లు వ్యవహారం విచారణకు వచ్చిందని, అయితే ప్లాట్లను రద్దు చేస్తూ, అక్రమంగా ప్లాట్లు పొందిన లబ్దిదారులపై అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో అని జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

సీపీఐ, కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-డిండి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కాంక్షిస్తూ సీపీఐ, కాంగ్రెస్ నాయకులు డిండి మండలంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గురువారం డిండి మండలం బొగ్గులదోన, కల్యాతండా, ప్రతాప్ నగర్, గ్రామాలలో మిత్ర పక్షాల నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కొరకు గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆరు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ మండల నాయకులు ఆంగోత్ గోపాల్ బి.ఆర్.ఎస్ పార్టీ కి రాజీనామా చేసి బ్లాక్ కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జరుపల లక్ష్మీ తిరుపతినాయక్, తూం వెంకట్ నారాయణరెడ్డి, సర్పంచ్ నాయక్, గడ్డమీద సాయి, చెన్నయ్య, లక్ పతినాయక్, పున్న దినేష్, భధ్యనాయక్, సిపిఐ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, తూం బుచ్చిరెడ్డి, ఎండి మైనొద్దీన్, బొల్లే శైలేష్, నూనె వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి శ్రీనయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదబాధితునికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, శ్రీనాథపురం గ్రామంలో మద్దెల శ్రీను బైక్ మీద వెళ్తూ ప్రమాదవశాత్తు జారీ కింద పడి కాలు, నడుముకు గాయాలయ్యాయి. దాంతో కొన్నిరోజుల నుండి మంచానికే పరిమితం అయ్యి బాధపడుతున్నాడని తెలుసుకుని గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ పాండు రంగారెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం చేశారు. వీరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీమల కోటయ్య,కాలం చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కాలం రాంచంద్రారెడ్డి,కాలం శేఖర్ రెడ్డి,కాలం కృష్ణారెడ్డి, కాలం యాదగిరి రెడ్డి,మద్దెల పరుశురాములు, మద్దెల వెంకన్న, మద్దెల వెంకటేశ్వర్లు, కాలం రాంరెడ్డి,బుసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి,గాలి నరేందర్ రెడ్డి, మొయిన్ పాషా, గజ్జల శివానంద రెడ్డి, యాదయ్య, బ్రహ్మాచారి, శ్రీనాథపురం గ్రామస్తులు మరియు మహిళలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన అనిల్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



కేటీఆర్ పిలుపుమేరకు నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త కడారి అంజయ్య యాదవ్ నేతృత్వంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటుకాగానే పార్టీ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలాలని కోరారు. తన సేవలను ఉపయోగించుకుంటామని హామీ ఇస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కేటీఆర్ చెప్పారని తెలిపారు. ఈయన వెంట రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యావంతుల వేదిక ప్రెసిడెంట్ అలే వెంకట నారాయణ, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు మన్నెం శ్రీనివాస్ యాదవ్, కోటి తదితరులు వున్నారు.

'చిరుమర్తిని అధిక మెజార్టీతో గెలిపించండి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో మూడో వార్డు, పదవ వార్డు, పన్నెండో వార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా సంజయ్ దాస్ మాట్లాడారు. మూడో సారి కూడా ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు యాదవ్, అర్ధం వెంకట్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు జోగు అశోక్, కొల్లోజు శ్రీనివాస్, ఏనుగు నర్సిరెడ్డి, కూనూరు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ పూర్తి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎన్నికల విధులలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి. కర్ణన్,కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సమక్షంలో మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలింగ్ ప్రక్రియ లో భాగంగా ఎన్నికల విధులు నిర్వర్తించే మైక్రో అబ్జర్వర్లను ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజక వర్గాల కు కేటాయించారు. మొత్తం ఈ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, అర్. కన్నన్, అవినాష్ చంపావత్, సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ మాట్లాడుతూ, ఎన్నికల విధులకు నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న 417 మంది ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లుగా(10 శాతం రిజర్వ్ కలిపి) నియమించామని తెలిపారు. విధులు కేటాయించిన మైక్రో అబ్జర్వర్లు ఆయా నియోజకవర్గాలలో పనిచేస్తున్న వారు, నివాసం ఏర్పాటు చేసుకున్న నియోజకవర్గం వారు, ఓటు హక్కు కలిగి ఉన్న నియోజకవర్గానికి కాకుండా ఇతర నియోజకవర్గాల్లో మైక్రో అబ్జర్వర్లుగా సాఫ్ట్ వేర్ ద్వారా కేటాయింపు జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఆర్ఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి బిక్షపతి, అసిస్టెంట్ నోడల్ అధికారి గణపతి రావు, శిక్షణ నోడల్ అధికారి వెంకయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇండ్లు



నవతెలంగాణ-చండూరు

తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ధోని పాముల జోగిగూడెం తుమ్మలపల్లి తిమ్మారెడ్డి గూడెం, బంగారిగడ్డ తదితర గ్రామాలలో తిరిగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. గ్రామ గ్రామాన మహిళలు, పూల వర్షం కురిపిస్తూ మంగళహారతులతో స్వాగతం పలికారు. మూడున్నర సంవత్సర కాలంలో ఏ ఒక్క నిధులు కూడా కేటాయించలేదన్నారు. నా రాజీనామా తోనే మునుగోడు నియోజకవర్గానికి కెసిఆర్ 570 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి పేదవాళ్ళకి న్యాయం జరుగుతుందన్నారు. ఇంకా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. . కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వారు గ్యారంటీ కార్డు పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణను ఇచ్చింది తల్లి సోనియమ్మ అని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియా మకు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా ఇప్పటివరకు చెక్కుచెదరలేదని, కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టులు నిర్మించిన పిల్లర్లు కుంగిపోవడం ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనన్నారు. అరుణాచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నబ్బమ్ తూకి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పున్న కైలాస్ నేత సర్పంచ్ కోడి గిరిబాబు, వెంకట్ రెడ్డి, సప్పిడి రాములు, ఎంపిటిసి పల్లె వెంకన్న, సిపిఐ నేతలు నల్ల రాజు రామలింగయ్య, సతీష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఓటును అమ్ముకుంటే ఐదేండ్లు అధోగతే

ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి జైభారత్ ఉద్యమం అభినందనీయం

రిటైర్డు ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్

డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా..శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని రిటైర్డు ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.నాయకులు పుట్టుకొచ్చేది సామాన్య ప్రజల ఓట్లతోనే అని అట్లాంటి అత్యంత ప్రభావవంతమైన ఓటుని నోటుకి అమ్ముకుంటే మనకి మిగిలేది అధోగతేనని హెచ్చరించారు. అణగారిన వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ చేపట్టడం అభినందనీయం తెలిపారు.గురువారము నల్గొండ పట్టణంలో ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, రిటైర్డుఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శులు ఖదిజ్ఞాసి సుధాకర్, ఖదిజ్ఞాసి వీరయ్య, ఖదిజ్ఞాసి విష్ణుమూర్తిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చోలేటి ప్రభాకర్ మాట్లాడారు.జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల మాట్లాడుతూఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తృతమైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొంక అశోక్ కుమార్, వి. యాదగిరి, జోగు వెంకటేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని చింతపల్లి తండాకు చెందిన వైఎస్ఆర్‌టిపి మండల అధ్యక్షులు జటావత్ రాజశేఖర్ నాయక్ గురువారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు సమక్షంలో 500మంది కార్యకర్తలతో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరముగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. నియోజకవర్గంలో నోముల భగత్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.

చిరుమర్తి తనయుడి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయం కోసం తనయుడు, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ చిట్యాల మున్సిపాలిటీ 10వ వార్డులో యువతతో కలిసి గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మంత్రులు జగదీష్ రెడ్డి, కేటీఆర్ సహకారంతో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలియచెప్పారు. ఆయనతోపాటు ప్రచారంలో నాయకుడు సిల్వేరు శేఖర్, గ్రంథాలయ చైర్మన్ నరసింహ, పట్టణ కోశాధికారి శివ ప్రసాద్, శంకర్, సైదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ గేట్ పదో వార్డ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ గౌని గీత జంగయ్య గౌడ్, మైనార్టీ నాయకులు గౌస్ పాషా,అనంతుల అనంతుల రామకృష్ణ గౌడ్, సిపిఐ నాయకులు కురుమేటి కృష్ణయ్య,చిన్న రాములు, చిక్కొండ సాయి, బుర్రి యాదయ్య గౌడ్, వార్డ్ సభ్యులు పోలమోని ఆయోధ్య, దండేటి కార్ నరేష్, గండేటి నాగరాజు, కేతావత్ కిషన్ నాయక్, శ్రీను నాయక్, అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-పెన్ పహాడ్

నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు సిద్ధమవుతున్న మండల పరిధిలోని లింగాల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, నోటు పుస్తకాలు, పెన్నులను నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి గురువారం అందజేశారు. తెలివైన విద్యార్థులకు అన్ని రకాలుగా గైడెన్స్, సపోర్ట్ ఉంటుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోహన్ చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం శ్రీశైలం, వెంకన్న, శోభన, కోటేశ్వరరావు, జ్యోతిర్మయి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో యాదాద్రి పర్యటన

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని మాచారం గ్రామ ఆవాసం విద్యానగర్ కు చెందిన ప్రజలు రాజేష్ అన్న యువసేన ఆధ్వర్యంలో వివిధ వాహనాల్లో యాదాద్రి పుణ్యక్షేత్ర పర్యటనకు గురువారం బయలుదేరారు. ఈ పర్యటనను మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ క్షేమంగా వెళ్లి దైవదర్శనం చేసుకుని, మంత్రి జగదీష్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించాలని ప్రజలందరూ ఆ యాదాద్రిషున్ని వేడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదులు, రాజేష్, రోజ్ బాబు, నాగరాజు, సతీష్, నాగేంద్ర, సురేందర్, శ్రీను, ముత్తయ్య, సంజీవ, గురవయ్య, రాములు, మహేష్, బిక్షం, పవన్, శ్యామ్, చరణ్, వెంకన్న, అఖిల్, పవన్, సందీపు, పృథ్వీ, నాగరాజు, అశోక్, గ్రామ ప్రజలు, రాజేష్ అన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

'తెలంగాణలో ఎగురేది కాంగ్రెస్ జెండానే'

నవతెలంగాణ-పెన్ పహాడ్

తెలంగాణలో ఎగురేది కాంగ్రెస్ జెండానే అని, సూర్యాపేటలో గెలిచేది దామన్నే అని మండల పరిధిలోని అనంతారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల సైదిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ గడపగడపకు ప్రచారంలో భాగంగా గురువారం గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డెక్కన్ సిమెంట్స్ లో ఘనంగా స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమం

నవతెలంగాణ- పాలకీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో ఘనంగా స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు, పదిహేను రోజుల పాటు గురువారం నుండి ఈ నెల 30 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సంస్థ మైన్స్ జనరల్ మేనేజర్ డి కళ్యాణ చక్రవర్తి తెలిపారు. వ్యాస రచన పోటీలు, పర్యావరణాన్ని రక్షించే ప్రక్రియలో భాగంగా విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతామని సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు , చీఫ్ జనరల్ మేనేజర్ నాగ మల్లేశ్వర రావ్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు, కార్మికులు అందరు కలిసి సంస్థ గ్యారేజ్ ను శుభ్రం చేశారు.

సీపీఐ(ఎం) మండల సమావేశం

నవతెలంగాణ -మేళ్లచెరువు

మేళ్లచెరువు చింతలపాలెం ఉమ్మడి మండల జనరల్ బాడీ సమావేశం గురువారం కందుల సుందర్మలేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు. గుండు సైదులు. జంగాల పుల్లయ్య. లకావత్.బాలాజీ నాయక్. మరియమ్మ. బొకే నాగేశ్వరరావు. జబ్బారు సైదులు సైదా తదితరులు పాల్గొన్నారు

ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ స్పెషల్ జడ్జ్ ఏ జయరాజుకు స్వాగతం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి కోర్టుకు నూతనంగా వచ్చినటువంటి . ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జ్ ఏ జయరాజును భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ,సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి బార్ కౌన్సిల్ మెంబర్స్ తో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిగారు మాట్లాడుతూ బెంజ్ ,వారి యొక్క సంబంధాలు ఎప్పుడు ఇలాగే ఉండాలని తెలిపారు.

'మాదిగల మద్దతు కిశోర్ కుమార్‌కే'

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని మాదిగల మద్దతు తుంగతుర్తి శాసన సభ్యులు గాధరి కిశోర్ కుమార్ కే ఉందని ఆ సంఘం నాయకులు మరికంటి వెంకటయ్య మాదిగ అన్నారు.గురువారం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలను తన సొంత మనుషులు గా చూసుకుంటూ సమాజంలో ఆర్థికంగా ఎదగాలని తపిస్తూ దళిత బంధు ప్రవేశపెట్టి ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు అందించి దళితుల కుటుంబాలలో వెలుగులు నింపిన మహా నాయకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు.అలాంటి నేతను మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసుకునే బాధ్యత ప్రతి మాదిగ పై ఉందని అన్నారు. కేసీఅర్ ముఖ్యమంత్రి కావాలంటే తుంగతుర్తి లో కిశోర్ కుమార్ ను గెలిపించాలని మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా బయ్యం వెంకన్న

నవతెలంగాణ -నాగారం

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బయ్యం వెంకన్న నియమించినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం యాదవ్ రెడ్డి సీనియర్ నాయకులు వెంకట బిక్షం వీరయ్య ఇంద్రసేనారెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్మకంటి సోమన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుంభం అనిల్ సమక్షంలో భారీగా చేరికలు

- **300 మంది బీఆర్ఎస్‌నువీడి కాంగ్రెస్‌లోకి**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వలిగొండ మండలం ఎదుల్లగూడెం లోగల ఎంఎంఎస్ గార్డెన్స్ లో రెడ్లరేపాక గ్రామానికి చెందిన 300 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా, వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకి పెరుగుతుందని ఇది శుభ సంకేతమని, అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని అదికారం లోకి తీసుకురావాలని కాంగ్రెస్ శ్రేణులని కోరారు. పార్టీలో చేరిన వారిలో జెడ్పిటిసి గా పోటీ చేసిన అభ్యర్థి గుర్రం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుల శ్రీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిరికొండ జహంగీర్, పదవ వార్డు సభ్యులు కోమిరెల్లి శంకర్ రెడ్డి, రెండవ వార్డ్ సభ్యులు దేశబోయిన బాలమ్మ, తొమ్మిదవ వార్డు సభ్యులు గాడిపల్లి సంతోష –రమేష్ లు కాంగ్రెస్లో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, సిపిఐ నాయకులు ముఖ్య పార్టీ నాయకులు, మండల ఇంచార్జులు, మండల సీనియర్ నాయకులు, మహిళ విభాగం సభ్యులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఎజెండాలు ఎన్ని ఉన్నా ఎగిరేది గులాబీ జెండానే'

నవతెలంగాణ-తిరుమలగిరి

నియోజకవర్గంలో పదేళ్ల తెలంగాణ ప్రస్థానం గణనీయమైన అభివృద్ధితోపాటు శతాబ్ది కాలంలో జరగని పనిని దశాబ్ద కాలంలో చేసి చూపించి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి మోడల్ గా నిలిపిన గులాబీ జెండా ఉండగా నియోజకవర్గంలో ఏయే పార్టీలు వచ్చినా ఎన్ని ఎజెండాలు ఉన్నా ఎగిరేది గులాబీ జెండా అని బి ఆర్ ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు కందుకూరి ప్రవీణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో 2014 ముందు నెర్రెలు బారిన నేల, విద్యుత్ వనరులు లేని చీకటి, ఆకలి డొక్కల దళిత వాడలు, విత్తుల జాడే తెలియని సాలు ఇరువాళ్ల ఆగమ్య గోచరంగా యువత భవిత ఇది పదేళ్ల క్రితం, 2014 తర్వాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాలు నియోజకవర్గం నకు తీసుకొచ్చి 24 గంటల కరెంటు ఇవ్వడంతో నియోజకవర్గంలో ఉన్నటువంటి భూములు అన్ని సస్యశ్యామలం అయ్యి పచ్చని పైర్లతో విరజిల్లుతున్నాయంటే దానికి కారణం బీఆర్ఎస్ అన్నారు. ప్రజలు ఏది అడిగినా కాదనకుండా నేను ఉన్న అంటూ భరోసా కల్పిస్తూ నియోజకవర్గాన్ని సమృద్ధిగా అభివృద్ధి చేసిన గాదరిదే మరో మారు విజయం అని ఎగిరేది గులాబీ జెండే అని అన్నారు.

క్రిమినల్ లా చట్ట సవరణ బిల్లుపై చర్చ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈ నెల 18న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిత క్రిమినల్ లా చట్ట సవరణ బిల్లుపై న్యాయవాదులు, మేదావులు, ప్రజల లో చర్చ జరగాలని అందులో భాగంగా నే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చర్చ గోష్టి నిర్వహించనున్నట్టు ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చర్చ గోష్టి కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదమేధావులు, జి విద్యాసాగర్, కొల్లి సత్యనారాయణ, సునీల్ గౌడ్, డి మధుసూదన్, జితేందర్ రెడ్డి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు హాజరవుతున్నారని పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదూగు సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, సహాయ కార్యదర్శులు సిస శ్రీనివాస్ బోల్లెపల్లి కుమార్ చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్ పాల్గొన్నారు.

సౌత్ జోన్ యూనివర్సిటీకి ఎంపికైన సైదాబాబు

నవతెలంగాణ -కోదాడరూరల్

ఖేలో ఇండియా కబడ్డీ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న సైదాబాబు నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుండి ఈ నెల 9 నుండి 12వరకు కాకినాడ జేఎన్టీయూ యూనివర్సిటీ లో జరిగిన సౌత్ జోన్ కబడ్డీ పోటీలలో పాల్గొనడం అభినందనీయం అని కోచ్ నామ నరసింహ రావు అన్నారు. గురువారం పట్టణంలోని కెఆర్అర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో సైదాబాబు ని సన్మానించారు ఈ కార్యక్రమం లో క్రీడాకారులు నవీన్, రాముడు, సైదులు, వినోద్,తేజేశ్వర్ ఉన్నారు.

'సామెల్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-మద్దిరాల



తుంగతూర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెలంగాణ ఉద్యమ నాయకుడు మందుల సామెల్ భారీ మెజారిటీ తో గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు.గురువారం మండల కేంద్రము లో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి కేసీఅర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని అన్నారు.మండలంలో ఏ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డు కానీ,డబుల్ బెడ్ రూమ్ కానీ,దళిత బందు కానీ రాలేదని అన్నారు.ఎన్నిక ముందు ఎంతో ఆర్భాటం చేసి ఇండ్లు, దళిత బందు ఇస్తామని చెప్పి ఎన్నిక కోడ్ వచ్చింది మరో సారి గెలిపించండి అన్ని ఇస్తామని అంటున్నారని దీనిని ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ కే మద్దతు ఉందని ఇక గెలుపు నల్లేర్ల మీద నడకే అని అన్నారు.

పట్టణ పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం మహోత్సవం

నవతెలంగాణ భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకార మహొత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు విచ్చేసి పట్టణ సంఘం అధ్యక్షులుగా ఎర్రగుంట వెంకటేశం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో చిక్క నరసింహ , చిక్క దేవదాస్ , సామల భాస్కర్, గాడిపెల్లి శ్రవణ్, శ్రీశైలం, గొట్టిపాముల బాబురావు, గుర్రం పాండురంగ , గజం పుష్పలత, చింత కింది శ్రీధర్, బింగీ జంగయ్య, శ్రీరామ్ సత్తయ్య , బోమ్మ గోపి , మిరియాల శ్రీనివాస్ , బింగి వైకుంఠం , భోగ శివ , మిరియాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

18వ మండల మహోత్సవం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక శ్రీ హర హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ లో 18 మండల మహొత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా గురువారం ప్రారంభమైంది. గణపతి హెూమము నవాభిషేకాలు, వస్త్ర ,పుష్ప అలంకరణ, నిత్య పూజ, ధ్వజారోహణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్ , ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, మాజీ చైర్మన్ లు అయిత రాములు, మంచాల ప్రభాకర్, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, చీకటిమల్ల రాములు పాల్గొన్నారు.

బలపరిచిన వ్యక్తిని బెదిరించారు: అందోజు శంకరాచారి

మునుగోడు నియోజకవర్గం లో బహుజనుల వాదం బలపడుతుండడంతో భయపడిన బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు నన్ను బలపరిచిన వ్యక్తిని బెదిరించి ఉపసంహారణల పత్రం మీద సంతకాలు పెట్టించి నా అభ్యర్థత్వాన్ని రద్దు చేయించారు.అభ్యర్థి రాకుండా నామినేషన్ ఎట్లా తిరస్కరిస్తారని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.